ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -127 పేజీలు - 8 వెల - 03/- సోమవారం 24 ఆగస్టు 2026

## నేడు ఏలూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన..



**ఉపరాష్ట్రపతితో కలిసి వినూత్న మొక్కజొన్న వంగడం ఆవిష్కరణ**

**దేశంలోనే తొలి నాన్-జీఎంఓ పాప్‌కార్న్ మొక్కజొన్న వంగడం ఇదే**

**ముసునూరులోని గోర్మే పాప్‌కార్న్‌కా ప్లాంట్‌లో ఈ కార్యక్రమం**

**వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ఈ ప్రయోగం లక్ష్యం**

**అమరావతి, ఆగస్టు23( రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు (ఆగస్టు 24) ఏలూరు జిల్లాలో పర్యటించనున్నారు. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో కలిసి దేశంలోనే మొట్టమొదటి నాన్-జీఎంఓ (జన్యుపరంగా మార్పు చేయని) పాప్‌కార్న్ మొక్కజొన్న హైబ్రిడ్ మిగతా2లో...

# ‘మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా’

### విశాఖ వేదికగా ‘బ్రిక్స్’ క్రీడా తీర్మానం.. కీలక ప్రతిపాదనలు చేసిన భారత్




**విశాఖపట్నంలో ముగిసిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం**

**క్రీడల్లో పరస్పర సహకారానికి సభ్య దేశాల ఉమ్మడి ప్రకటన**

**క్రీడా ఉత్పత్తుల తయారీ, సంప్రదాయ క్రీడలపై భారత్ కీలక ప్రతిపాదనలు**

**‘మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా’ నినాదంతో ముందుకు వెళ్లాలన్న కేంద్ర మంత్రి**

**భేటీకి ముందు విశాఖలో బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్**

**విశాఖపట్నంఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం వేదికగా జరిగిన బ్రిక్స్ క్రీడా మంత్రుల సమావేశం-2026 విజయవంతంగా ముగిసింది. క్రీడారంగంలో సభ్య దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో రూపొందించిన ‘బ్రిక్స్ క్రీడా ఉమ్మడి ప్రకటన‘కు సమావేశంలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. చర్చలు, పరస్పర గౌరవం, సమ్మిళితత్వంతో ముందుకు సాగాలని దేశాలు పునరుద్ఘాటించాయి. మిగతా2లో...

## లిక్కర్ రవాణా కేసు.. ఎపి మాజీ మంత్రి కారుమూరి అరెస్టు



**హైదరాబాద్,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** వైసిపి ప్రభుత్వ హయాంలో జరిగిన మద్యం రవాణా కుంభకోణం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న మాజీ మంత్రి వైసిపి నేత కారుమూరి నాగేశ్వరరావు అరెస్ట్ అయ్యారు. ఇడి అధికారులు ఆయన్ను అరెస్ట్ చేశారు. మిగతా2లో...

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

### ● లండన్‌లో తెలుగు ప్రవాసులకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు




**హైదరాబాద్,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచ వ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లోని తెలుగు ప్రవాసులకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆదివారం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ఈ సందర్భంగా వారితో చర్చించారు. తెలంగాణ అభివృద్ధిలో ప్రవాసులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి రాయబారులుగా నిలవాలని కోరారు. డిసెంబర్‌లో హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌కు హాజరుకావాలని కోరారు. పెట్టుబడుల కేంద్రంగా తెలంగాణను తీర్చిదిద్దుతున్నామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రవాసాంధ్రులు సహకారాన్ని అందించాలని కోరారు.అన్ని విషయాలపై మాట్లాడుతా కేంద్ర విదేశీ వ్యవహారాల మిగతా2లో...

## కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్‌ఎస్ సమరభేరి



**- సెప్టెంబర్ 2 నుంచి రాష్ట్రవ్యాప్త నిరసనలు**

**- బాకీ కార్డు పేరుతో వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**- పార్టీ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**

**హైదరాబాద్,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** వంద రోజుల్లోనే ఆరుగ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా అమలు చేయకుండా ప్రజలను దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై బీఆర్‌ఎస్ సమరభేరి మోగించ నుంది. కాంగ్రెస్ మోసాన్ని ప్రజల్లో ఎండగట్టేందుకు కార్యాచరణను సిద్ధం చేసింది. వచ్చేనెల రెండు నుంచి వారంరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ సీనియర్ నాయకులు, మిగతా2లో...

## తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..


2లో

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

**కేంద్రం ఇచ్చిన హామీల అమలుపై నేడు సమీక్ష**

**ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ, పరిహారం అంశాల్లో పురోగతి లేదు : సీజేపీ**




**ముంబయి:ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)మరోసారి ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధమవుతోంది. జులై 25న దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనను విరమించినప్పటికీ... కేంద్రం నుంచి హామీల అమలుపై ఇప్పటివరకు అధికారికంగా ఎలాంటి మిగతా2లో...

# జమిలికి ఎన్డీఏ కసరత్తు!

**● కూటమి అధికారంలో ఉన్న 22 రాష్ట్రాలు, యూటీల్లో అసెంబ్లీలు ముందుగానే రద్దు ● ప్రణాళికలు రచిస్తోన్న బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ ● ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల నుంచి తీవ్ర వ్యతిరేకత ● రాజకీయ వర్గాల్లో మరోసారి తీవ్ర చర్చ ● ఈ ఏడాది శీతాకాల సమావేశాల్లో నివేదిక సమర్పించే అవకాశం ● 2029లోనే ‘వన్ నేషన్.. వన్ ఎలక్షన్’కు సమాలోచనలు**


2లో

# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రతినిధులు, రాష్ట్ర కమిటీతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులంతా ఏకతాటిపైకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందు ఎండగట్టేలా కార్యాచరణను విజయవంతం చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలేవీ సంపూర్ణంగా నెరవేర్చలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు 420 హామీలు, 13 డిక్లరేషన్లు, ఆరు గ్యారంటీల పేరుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. వెయ్యి రోజులు పూర్తయినా హామీలను సంపూర్ణంగా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేసిందని విమర్శించారు.

ప్రభుత్వ పరిపాలనా వైఫల్యం, అవినీతి, అరాచకాల పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను మోసం చేసిందో ప్రతి వర్గానికి అర్థమయ్యేలా వివరించేందుకు వచ్చేనెల రెండు నుంచి భారీ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

కార్యక్రమాలు కేవలం హామీల చుట్టూ కాకుండా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చోటుచేసుకున్న వైఫల్యాలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ప్రధానంగా ప్రస్తావించాలని సూచించారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీల బకాయిలను మరోసారి 'బాకీ కార్డుల' రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. రైతు కూలీలు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, యువతకు ప్రతి నెలా ఇస్తామన్న ఆర్థిక సహాయం ఎంత మేరకు పేరుకు పోయిందో ఈ బాకీ కార్డుల ద్వారా ప్రజలకు గుర్తు చేయాలని పిలుపునిచ్చారు.

వారం రోజుల పాటు నిర్వహించే కార్యక్రమాల్లో బీఆర్ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ప్రధాన కార్యదర్శులు, నియోజకవర్గాల ఇన్‌చార్జీలు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ల మాజీ చైర్మెన్లు, జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్లు సహా అన్ని స్థాయిల నాయకులు పాల్గొనాలని కోరారు. నిరసన కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించాలని సూచించారు.

# మళ్లీ దేశవ్యాప్త ఆందోళనకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందలేదని పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలో సోమవారం జాతీయ కార్యవర్గ సమావేశం నిర్వహించి తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది. జులై 25న ఆందోళన విరమించే సమయంలో కేంద్రం తమకు పలు హామీలు ఇచ్చిందని సీజేపీ తెలిపింది. వాటి అమలు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను అధికారికంగా తమకు తెలియజేయలేదని పేర్కొంది. ప్రభుత్వం ఇచ్చిన మాటను నమ్మి ఉద్యమాన్ని విరమించామనీ, తమ విశ్వాసాన్ని బలహీనతగా భావించొద్దని సీజేపీ హెచ్చరించింది. హామీల అమలుకు అవసరమైన అన్ని చర్యలనూ పరిశీలిస్తామనీ, అందులో మరోసారి శాంతియుత మరోసారి శాంతియుత దేశవ్యాప్త ఆందోళన చేపట్టే అవకాశమూ ఉందని స్పష్టం చేసింది. కేంద్రం ఇచ్చిన హామీలను ఆలస్యం చేయడం, వేరే అర్థం చెప్పడం లేదా విస్మరించడం వంటి చర్యలను సహించబోమని హెచ్చరించింది. అలా జరిగితే దేశ యువతకు చేసిన వాగ్దానానికి ద్రోహంగా భావిస్తామని స్పష్టం చేసింది.

**ఎఫ్ఐఆర్‌లపై సుప్రీంకోర్టులో విచారణ** ఇటీవల ఈ వ్యవహారంలో సుప్రీంకోర్టు జోక్యం కూడా కీలకంగా మారింది. ఆగస్టు 18న దేశవ్యాప్తంగా విద్యార్థులు, ఆందోళనకారులపై నమోదైన ఎఫ్ఐఆర్‌ల సమగ్ర జాబితాను సమర్పించాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని కోరినట్టు సీజేపీ తెలిపింది. సుప్రీంకోర్టు ఈ జాబితాను మూడుసార్లు కోరిందనీ, కేసులను కొట్టివేసేందుకు రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తన అధికారాలను వినియోగించే అంశాన్ని పరిశీలించేందుకు ఈ వివరాలు అవసరమని వివరించింది. అయితే కోర్టు పదేపదే కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం ఆ జాబితాను అందజేస్తామని స్పష్టమైన హామీ ఇవ్వలేదని ఆరోపించింది.

**'యువతను మోసం చేస్తున్నారా?'** సుప్రీంకోర్టు విచారణ అనంతరం సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్, న్యాయ వ్యవహారాల విభాగం బాధ్యురాలు రత్నా సింగ్ ప్రభుత్వ వైఖరిపై ఆందోళన వ్యక్తం చేసినట్టు పార్టీ తెలిపింది. కేంద్రంతో చర్చల సందర్భంగా ఇచ్చిన హామీల ఆధారంగానే ఉద్యమాన్ని విరమించామని, ఇప్పుడు వాటి అమలులో జాప్యం జరుగుతుండటం యువతను మోసం చేసినట్లేనని వారు అభిప్రాయపడినట్టు పేర్కొంది. ముఖ్యంగా నిరసనలకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించడం, విద్యార్థులు లేదా శాంతియుత ఆందోళనకారులపై భవిష్యత్తులో శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా హామీ ఇవ్వడం వంటి అంశాలపై స్పష్టత కావాలని సీజేపీ కోరుతోంది.

**నీట్ బాధిత కుటుంబాలకు పరిహారం** సీజేపీ డిమాండ్లలో మరో కీలక అంశం నీట్ యూజీ వివాదం. పేపర్ లీక్ కారణంగా మేలో పరీక్ష రద్దు కావడం, దాని తర్వాత కొందరు అభ్యర్థులు ఆత్మహత్యలకు పాల్పడిన నేపథ్యంలో మృతుల కుటుంబాలకు పరిహారం అందించాలని పార్టీ డిమాండ్ చేసింది. ఈ అంశంపైనా కేంద్రం హామీ ఇచ్చిందని చెప్తోంది. అయితే పరిహారం, ఎఫ్ఐఆర్‌ల ఉపసంహరణ సహా లిఖితపూర్వకంగా ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం తమను అధికారికంగా సంప్రదించలేదని ఆరోపించింది. ఇక ఇటీవల నిరసనల సందర్భంగా పోలీసుల చర్యపై విచారణ జరిపేందుకు హైపవర్డ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్టు సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ రోజు జరిగిన మార్చ్ ఫుటేజీని కమిటీ పరిశీలిస్తుందని తెలిపింది. అలాగే మహిళా ఆందోళనకారుల్ని లక్ష్యంగా చేసుకున్నారంటూ వచ్చిన ఆరోపణలపై కూడా దర్యాప్తు జరుగుతుందని వెల్లడించింది. ఈ ప్యానెల్‌లో మాజీ న్యాయమూర్తులు, సీబీఐ మాజీ డైరెక్టర్, రాష్ట్ర మాజీ డీజీపీ సభ్యులుగా ఉంటారని చెప్పింది.

# 'మేక్ ఇన్ ఇండియా,ప్లే ఇన్ ఇండియా'

(మొదటి పేజీ తరువాయి)

భారత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బ్రిక్స్ సభ్య దేశాల క్రీడా మంత్రులు, సీనియర్ ప్రతినిధులు పాల్గొన్నారు. క్రీడల అభివృద్ధి, భవిష్యత్ సహకారంపై కీలక ప్రాధాన్యతలను చర్చించారు. సమావేశాన్ని ప్రారంభించిన కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ, కేవలం ప్రకటనలకే పరిమితం కాని బలమైన బ్రిక్స్ క్రీడా భాగస్వామ్యాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. "అథ్లెట్లు, కోచ్‌ల మార్పిడి, ఉమ్మడి పోటీలు, క్రీడా విజ్ఞానాన్ని పంచుకోవడం వంటి అంశాల్లో వాస్తవ వేదికలను సృష్టించాలి" అని ఆయన అన్నారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ తన క్రీడా వ్యవస్థను సమూలంగా మారుస్తోందని, క్షేత్ర స్థాయి నుంచి పతకాల వేదిక వరకు అవకాశాలను సృష్టిస్తోందని మాండవీయ వివరించారు. క్రీడా వస్తువుల తయారీని బలోపేతం చేయడానికి భారత్ చేస్తున్న కృషిని ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. "మేక్ ఇన్ ఇండియా, ప్లే ఇన్ ఇండియా, గ్రో విత్ ఇండియా" నినాదంతో ప్రపంచ తయారీదారులు, టెక్నాలజీ కంపెనీలు, పెట్టుబడిదారులను భారత్‌కు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో భారత్ మూడు కీలక కార్యక్రమాలను ప్రతిపాదించగా, వాటికి సభ్య దేశాల నుంచి విస్తృత మద్దతు లభించింది. 1. వర్కింగ్ గ్రూప్: క్రీడా విజ్ఞానం, అథ్లెట్ల ప్రదర్శన, పాలన, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ఆవిష్కరణలలో సహకారాన్ని పెంచేందుకు ఒక వర్కింగ్ గ్రూప్‌ను ఏర్పాటు చేయనున్నారు. 2. క్రీడా వస్తువుల తయారీ సదస్సు: క్రీడా వస్తువుల తయారీ, టెక్నాలజీ, వాణిజ్యం వంటి అంశాలపై 2026 నవంబర్‌లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో తొలి సదస్సు నిర్వహించాలని ప్రతిపాదించారు. 3. సాంప్రదాయ క్రీడల ప్రదర్శన: బ్రిక్స్ దేశాల సాంప్రదాయ, దేశీయ క్రీడలను ప్రదర్శించేందుకు అక్టోబర్ 12, 13 తేదీల్లో అహ్మదాబాద్‌లో ప్రత్యేక కార్యక్రమం జరపాలని నిర్ణయించారు. అంతకుముందు, మంత్రులు, ప్రతినిధులు విశాఖలో జరిగిన 'ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన బ్రిక్స్ ఫ్రెండ్‌షిప్ సైక్లింగ్ ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఫిట్‌నెస్, ఆరోగ్యకరమైన జీవనశైలి పట్ల బ్రిక్స్ దేశాల ఉమ్మడి నిబద్ధతను ప్రతిబింబించింది. భారత్ అధ్యక్షతన క్రీడారంగంలో సాధించిన పురోగతిని సభ్య దేశాలు స్వాగతించాయి.

# దక్షిణాదికి ధరల దడ

**న్యూఢిల్లీ ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** నిత్యావసర సరుకుల ధరలు దక్షిణాది రాష్ట్రాల్లో భారీగా పెరుగుతుండటం సంచలనంగా మారింది. గత రెండేండ్లలో బియ్యం, పాలు, చక్కెర, ధనియాలు, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధరలు పైపైకి ఎగబాకుతున్నాయి. ఉప్పు ధర మాత్రం ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ఉంది. వినియోగదారుల వ్యవహారాల శాఖకు చెందిన ధరల పర్యవేక్షణ విభాగం డాటాను విశ్లేషించి సౌత్ ఫస్ట్ నివేదిక విడుదల చేసింది. తెలంగాణ, ఏపీ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోనే ఈ ధరల ప్రభావం ఎక్కువగా ఉన్నట్టు నివేదిక చెప్పింది. కేరళలో ప్రతి ఏడాది సరిపోయే డాటా లేకపోవడంతో ఆ రాష్ట్రాన్ని కొన్నింటికే పరిమితం చేస్తున్నట్టు సౌత్‌ఫస్ట్ తెలిపింది.

**సన్‌ఫ్లవర్ నూనె ధరల్లో భారీ పెరుగుదల..** సన్‌ఫ్లవర్ నూనె ధరలు అంచనాలకు మించి పెరిగిపోయాయి. 2024 నుంచి 2026 వరకు పరిశీలిస్తే ఒక్కో రాష్ట్రంలో తేడా గణనీయంగా పెరిగింది. తెలంగాణలో కిలో నూనె రూ.110 నుంచి రూ.192కి, కర్ణాటకలో రూ.114.38 నుంచి రూ.192.25కి, తమిళనాడులో రూ.115.71 నుంచి రూ.19 3.58కి, ఏపీలో రూ.115.50 నుంచి రూ.18 8.67కి పెరిగింది.

**చేదెక్కిన చక్కెర..** సౌత్‌ఫస్ట్ నివేదిక ప్రకారం చక్కెర ధరల్లోనూ గణనీయంగా పెరుగుదల కనిపించింది. కర్ణాటకలో కిలో చక్కెర రూ.43 నుంచి రూ.53.34కి, తమిళనాడులో రూ.44.28 నుంచి రూ.53.58కి, ఏపీలో రూ.43.50 నుంచి రూ.49కి, తెలంగాణలో రూ.40.50 నుంచి రూ.45కి పెరిగింది.

**అన్ని రాష్ట్రాల్లో పెరిగిన పాల ధరలు..** పాల ధరలు నాలుగు రాష్ట్రాల్లోనూ గణనీయంగా పెరిగాయి. లీటరు పాల ధర కర్ణాటకలో రూ.43.50 నుంచి రూ.51.97కి, తెలంగాణలో రూ.57.20 నుంచి రూ.67.64, ఏపీలో రూ.56 నుంచి రూ.60.52కి, తమిళనాడు రూ.41.67 నుంచి రూ.44.53కి పెరిగింది.




**బియ్యం ధరల్లో భారీ మార్పులు** బియ్యం ధరలు కూడా సామాన్యులకు షాక్ ఇస్తున్నాయి. తెలంగాణలో కిలో బియ్యం ధర రూ.41.80 నుంచి రూ.57.64కి పెరిగింది. కర్ణాటకలో రూ.48.25 నుంచి రూ.61.72కి, తమిళనాడులో రూ.48.44 నుంచి రూ.60.25కి, ఏపీలో రూ.51 నుంచి రూ.55.44కి పెరిగింది.

పెరిగినవి ఎక్కువ.. **తగ్గినవి తక్కువ** 2024 నుంచి 2026 వరకు కందిపప్పు, ఎర్ర మిరపకాయలు, పసుపు రేట్లు కొద్ది మేర తగ్గాయి. ఉప్పు మాత్రం రాష్ట్రాన్ని బట్టి పెరగడం, తగ్గడం జరిగింది. పంటల ఉత్పత్తి, సాగు విస్తీర్ణం, నిల్వలు, సేకరణ, దేశీయ, అంతర్జాతీయ ధరలు ఈ నాలుగు రాష్ట్రాల్లో వంటింటి సరుకుల ధరలపై ప్రభా వం చూపించాయని సౌత్‌ఫస్ట్ వెల్లడించింది.

**తెలంగాణలో పెరుగుతున్న ఉల్లి ధరలు.. మహారాష్ట్ర నుంచి తగ్గిన సరఫరా**

తెలంగాణలో ఉల్లి ధరలు ఒక్కసారిగా రెట్టింపు అయ్యాయి. మొన్నటి వరకు రూ.20- రూ.30 ఉన్న కిలో ఉల్లి ధర ప్రస్తుతం రిటైల్ మార్కెట్లో రూ.40 నుంచి రూ.50 వరకు పలుకుతుండగా, కొన్ని ప్రాంతాల్లో రూ.60 నుంచి రూ.70 వరకు విక్రయిస్తున్నారు. నగరంలోని మలక్‌పేట్ మార్కెట్‌లో క్వింటాల్ గతంలో రూ.2,500- రూ. 3,000 వరకు ఉండగా, ప్రస్తుతం రూ.4,500-రూ.5,000కు చేరింది. మహారాష్ట్ర , కర్నూల్, గుజరాత్ తదితర రాష్ట్రాల నుంచి తెలంగాణకు ఉల్లి సరఫరా తగ్గిందని వ్యాపారులు పేర్కొన్నారు.దీంతో పాటు ఖరీఫ్‌లో ఎల్ నినో ప్రభావం, వర్షాకాలంలో పంట సాగు ఆలస్యం కావడం వల్ల అన్ని ప్రాంతాల్లో దిగుబడి తగ్గింది. దీంతో మార్కెట్‌కు సరుకు రాక తగ్గిపోవడంతో డిమాండ్ పెరిగి ధరలపై తీవ్ర ప్రభావం పడింది. ఉల్లి ధరలు పెరుగుతుండటంపై వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరమైన ఉల్లిని కిలోకు రూ.60, రూ.70 చెల్లించి కొనుగోలు చేయడం భారంగా మారిందని వాపోతున్నారు. ఉల్లి ధరలు పెరగడంతో హోటళ్ళు, రెస్టారెంట్లపై కూడా ప్రభావం పడుతున్నది. వంటల తయారీలో ఉల్లి వినియోగం ఎక్కువగా ఉండటంతో.. రెస్టారెంట్లలో ఉల్లిపాయకు ప్రత్యేక ధరలు వసూలు చేస్తున్నారు.

# తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రచారం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ ఆయనను అమెరికా వెళ్లకుండా అడ్డుకుందని, రాజకీయ కారణాలతో అనుమతి నిరాకరించిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. దీనికి సంబంధించిన అన్ని విషయాలనూ ఆయన హైదరాబాద్ వచ్చాక మాట్లాడుతానని తెలిపారు.ఆదివారం ఎక్స్ వేదికగా స్పందించారు. అనుమతి నిరాకరణ నేపథ్యంలో ఆయనకు మద్దతుగా నిలిచిన కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు, పార్టీ నాయకులకు, ప్రజలకు కృతజ్ఞతలు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం లండన్‌లో తన సమావేశాలు ముగిశాయని వెల్లడించారు. మూడు రోజుల పర్యటనలో అద్భుతమైన మద్దతు లభించిందని రేవంత్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకారం లండన్ నుంచి బోస్టన్ వెళ్లాల్సి ఉందనీ, అయితే కేంద్రం నిరాకరించడంతో తిరిగి హైదరాబాద్ కు బయలుదేరుతున్నట్టు వివరించారు.

# లిక్కర్ రవాణా కేసు..

(మొదటి పేజీ తరువాయి)

హైదరాబాద్‌లోని కొండాపూర్‌లో ఇడి అధికారులు అదుపులోకి తీసుకున్నారు. మద్యం రవాణా టెండర్లలో అక్రమాలు, నగదు లావాదేవీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఇప్పటికే ముగ్గురు నిందితులు అరెస్టు అయ్యారు.

అరెస్టు అయిన వారిలో కారుమూరి నాగేశ్వర రావు కుమారుడు సునీల్ కుమార్, ఎపి బేవరేజెస్ మాజీ ఎంపి వాసుదేవ రెడ్డి, రాజ్‌కెసి రెడ్డి ఉన్నారు. లిక్కర్ రవాణా టెండర్లలో సిగ్మా సప్లై చైన్ సొల్యూషన్స్‌ను ఫ్రంట్ కంపెనీగా ఉపయోగించినట్లు ఇడి అనుమానిస్తోంది. ఈ కేసులో హవాలా లావాదేవీలపై కూడా దర్యాప్తు ముమ్మరం చేసింది.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

**హైదరాబాద్,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** ఆటో కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామనీ, వారు తమ సమ్మెను వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. డీజిల్,పెట్రోల్ ఆటోలను రెటిరోఫిట్మెంట్ చేసుకోవడా నికి రూ.1.50 లక్షలు ఆర్థిక సహాయం చేయడానికి కొత్త పథకం తీసుకొస్తున్నామని తెలిపారు. 2015 తర్వాత ఆటో చార్జీలను పెంచలేదనీ, పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరలు, వాహనాల ధరలు, నిర్వహణ ఖర్చులను పరిగణనలోకి తీసుకుని ఆటో చార్జీల పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.ఆ కమిటీలో ఆటో కార్మికుల ప్రతినిధులు, రవాణా శాఖ అధికారులు, సంబంధిత వర్గాలను భాగస్వామ్యం చేసి, అన్ని అంశాలపై సమగ్రంగా చర్చించి న్యాయమైన నిర్ణయం తీసుకుంటామని భరోసానిచ్చారు. ఇప్పటికే క్యాబినెట్‌లో ఆటో కార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని తీసుకున్నామని తెలిపారు. హైదరాబాద్‌లో కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ఆటో కార్మికులపై ఆర్థిక భారం తగ్గించేందుకు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోలను ఎలక్ట్రిక్ ఆటోలుగా మార్చే రెట్రోఫిట్మెంట్‌కు రూ.1.50 సహాయం అందించాలని నిర్ణయం జరిగిందని వివరించారు. పాత ఆటోలను స్క్రాప్ చేసి కొత్త ఎలక్ట్రిక్ ఆటోలు కొనుగోలు చేసుకునే వారికి కూడా ప్రభుత్వం సహకరిస్తుందని హామీనిచ్చారు.హైదరాబాద్‌లో దశలవారీగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ఆటోల స్థానంలో ఎలక్ట్రిక్ ఆటోలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటో కార్మికుల సమస్యలను కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుందని హామీనిచ్చారు.

# తెలంగాణలో మూడు రోజులపాటు భారీ వర్షాలు..

**హైదరాబాద్:**ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్) వాయవ్య బంగాళాఖాతం పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మూడు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దీనికి అనుబంధంగా సగటు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని, ఎత్తుకు వెళ్లేకొద్దీ ఇది నైరుతి దిశగా వంగి ఉందని అధికారులు తెలిపారు. అలాగే రుతుపవన ద్రోణి కూడా వాయవ్య బంగాళాఖాతంలోని అల్పపీడన ప్రాంతం మీదుగా కొనసాగుతుండటంతో రాష్ట్రంలో వర్షాల తీవ్రత పెరిగింది.ఈ నేపథ్యంలో పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే సూచనలు ఉండటంతో కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. వీటితో పాటు ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, ములుగు, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో 'ఎల్లో అలర్ట్' ప్రకటించారు. రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రాంతాల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలో రాగల 48 గంటల పాటు ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుందని, నగరంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ సమయంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 30 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 22 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. రాబోయే వారంలోనూ రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కొనసాగుతాయని, ఆగస్టు 24, 25 తేదీల్లో కొన్ని ప్రాంతాల్లోనూ, ఆగస్టు 26 నుంచి 29 వరకు అక్కడక్కడా తేలికపాటి వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేసింది.



# నేడు ఏలూరు జిల్లాలో చంద్రబాబు పర్యటన..

(మొదటి పేజీ తరువాయి)

విత్తనాన్ని ఆయన ఆవిష్కరిస్తారు. ఏలూరు జిల్లా ముసునూరులోని గోర్మే పాప్‌కార్నికా సంస్థ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరగనుంది.వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. రైతులు పండించిన పంటకు విలువ జోడించి, ప్రాసెసింగ్, బ్రాండింగ్‌తో మార్కెట్‌కు తరలించడం ద్వారా వారి ఆదాయం పెంచాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. ఈ క్రమంలో ముసునూరు వేదికగా జరగనున్న ఈ కార్యక్రమం ప్రాధాన్యత సంతరించుకుంది. గోర్మే పాప్‌కార్నికా సంస్థ ఆధ్వర్యంలో ఈ కొత్త వంగడాన్ని అభివృద్ధి చేశారు.

ప్రస్తుతం ఈ సంస్థ దేశవ్యాప్తంగా వేలాది ఎకరాల్లో పాప్‌కార్న్ మొక్కజొన్నను సాగు చేస్తూ, వేలాది మంది రైతులతో భాగస్వామ్యం కలిగి ఉంది. ముసునూరులో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్, ఆసియాలోనే అతిపెద్ద పాప్‌కార్న్ ప్రాసెసింగ్ కేంద్రాలలో ఒకటిగా గుర్తింపు పొందింది. దేశంలోని వేలాది సినిమా థియేటర్లకు పాప్‌కార్న్ సరఫరా చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది.

**సీఎం పర్యటన వివరాలు**

సీఎం చంద్రబాబు సోమవారం ఉదయం 9:55 గంటలకు తన క్యాంపు కార్యాలయం నుంచి బయలుదేరి, 10:15 గంటలకు ముసునూరు మండలం కాట్రేనిపాడుకు చేరుకుంటారు. ఉదయం 10:45 గంటలకు గవర్నర్ అబ్దుల్ నజీర్‌తో కలిసి ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు స్వాగతం పలుకుతారు. అనంతరం ఉదయం 11 గంటలకు జరిగే హైబ్రిడ్ మొక్కజొన్న విత్తన ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. కార్యక్రమం ముగిశాక, మధ్యాహ్నం 1:20 గంటలకు తిరిగి రాష్ట్ర సచివాలయానికి చేరుకుంటారు.

# మైనారిటీ ఉద్యోగార్థులకు తీపి కబురు

**పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచిత శిక్షణ**

**సిఈడిఎం ఆధ్వర్యంలో ఆన్ లైన్,ఆఫ్ లైన్ విధానంలో శిక్షణ**

**మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి**



**అమరావతి, ఆగస్టు23( రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాల జాతర జాబ్ క్యాలెండర్ -2026 ను కూటమి ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ అభ్యర్థులకు మరో తీపి కబురు ప్రకటించింది. జాబ్ క్యాలెండర్ లో భర్తీ చేయనున్న10,060 పోస్టుల భర్తీకి నిర్వహించే పోటీ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ అభ్యర్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చేందుకు నిర్ణయించినట్లు మైనారిటీ, న్యాయ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రకటించారు. పోటీ పరీక్షలకు హాజరయ్యే వారికి ఉచిత శిక్షణను సిఈడిఎం (సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్‌మెంట్ ఆఫ్ మైనారిటీస్) ఆధ్వర్యం లో ఆన్ లైన్,ఆఫ్ లైన్ విధానంలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆదివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ వెల్లడించారు.నాలుగు విడతల్లో పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ల జారీ షెడ్యూల్ ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయం ను మంత్రి గుర్తు చేశారు. ఎన్నికలకు ముందు ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని అన్నారు. గత ఏడాది ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా డీ ఎస్ సీ నిర్వహించి 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగిందన్నారు. అందులో 1650 మంది మైనారిటీ అభ్యర్థులు విజయ ఢంకా మోగించి ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందినట్లు మంత్రి తెలిపారు. ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ఇచ్చిన హామీకి అనుగుణంగా జాబ్ క్యాలెండర్ -2026 ను కూటమి ప్రభుత్వం ప్రకటించడం పట్ల నిరుద్యోగ యువతలో ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాలన్న తపన, కసి పెరిగాయన్నారు. పోటీ పరీక్షలను ప్రతిష్టాత్మకంగా అభ్యర్థులందరూ భావించి పోటీ పడనున్న నేపథ్యంలో మైనారిటీ విద్యార్థులకు మేలు చేకూర్చేలా సిఈడిఎం ఆధ్వర్యంలో ఉచితంగా శిక్షణ ఇవ్వాలని మైనారిటీ మంత్రిత్వ శాఖ నిర్ణయించిందని పేర్కొన్నారు. మైనారిటీ అభ్యర్థుల్లో అత్యధిక శాతం పేద, బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారు ఉన్నారని, ఉద్యోగాల జాతరలో కొలువులు సాధించేందుకు ఉచిత శిక్షణ మైనారిటీ అభ్యర్థులకు అండగా నిలుస్తుందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. గ్రూప్-1, గ్రూప్ -2, వివిధ శాఖల్లో ఇంజనీరింగ్ పోస్టులు, ఉపాధ్యాయ, పోలీసు, సంక్షేమ శాఖలోని ఖాళీలు, తదితర పోస్టుల భర్తీకి నిర్వహించే పరీక్షలకు మైనారిటీ అభ్యర్థులు సంసిద్ధం కావాలని మంత్రి సూచించారు. సిఈడిఎం ఆధ్వర్యంలో ఉద్యోగార్థులకు నిర్వహించబోయే ఉచిత శిక్షణకు సంబంధించిన కార్యాచరణ షెడ్యూల్ ను నోటిఫికేషన్ల జారీ అనంతరం వెల్లడి చేయడం జరుగుతుందని తెలిపారు. ఆన్ లైన్ విధానం తో పాటు ఆఫ్ లైన్ కూడా ఉచిత శిక్షణ ఇచ్చే ఏర్పాట్లను మైనారిటీ మంత్రిత్వ శాఖ పకడ్బందీగా నిర్వహిస్తుందని,మైనారిటీ ఉద్యోగార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

# పని ప్రదేశాల్లో మహిళల భద్రతపై అవగాహన

## ఆర్‌జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమం






**నంద్యాల బ్యూరో, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్).** జిల్లా యువజన సంక్షేమ శాఖసెట్కూర్ నంద్యాల ఆధ్వర్యంలో శనివారం నంద్యాలలోని ఆర్‌జీఎం ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ విద్యార్థులకు పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం2013 (పోక్సో యాక్ట్ ), మహిళల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ చైర్ పర్సన్ మెడికల్ కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ మాధవి శ్యామల పోక్స్ చట్టంలోని ముఖ్యమైన నిబంధనలు, చట్టం అమలు తీరు, పని ప్రదేశాల్లో మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించడంలో అధికారుల బాధ్యతలను పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. అనుచిత వ్యాఖ్యలు, సంజ్ఞలు, ప్రవర్తన, అవాంఛిత చర్యలు తదితర రూపాల్లో లైంగిక వేధింపులు చోటుచేసుకోవచ్చని తెలిపారు. ఇటువంటి ఘటనలను విద్యార్థులు గుర్తించి, బాధితులకు చట్టపరమైన రక్షణ అందేలా సహకరించాలని సూచించారు.నిజ జీవితంలో చోటుచేసుకున్న ఉదాహరణలను వివరిస్తూ, పోక్సోచట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన అవసరాన్ని ఆమె వివరించారు. వేధింపులు లేని సురక్షితమైన పని ప్రదేశాలను ఏర్పాటు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు పని ప్రదేశాల్లో ఎదుర్కొంటున్న మానసిక, సామాజిక, వృత్తిపరమైన సవాళ్లపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపుల వివిధ రూపాలు, వాటిని ఎదుర్కొనేందుకు అందుబాటులో ఉన్న ఫిర్యాదు మరియు పరిష్కార వ్యవస్థలను వివరించారు. సమాజంలో మహిళల భద్రతపై అవగాహన పెంపొందించేందుకు విద్యార్థులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. సెట్కూర్ సీఈఓ డాక్టర్ కె. వేణుగోపాల్ మాట్లాడుతూ పోక్స్ చట్టం ఆవిర్భావానికి దారితీసిన పరిస్థితులు, చట్టం యొక్క ప్రాధాన్యతను వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వ హక్కు, ఆర్టికల్ 15 వివక్షకు వ్యతిరేక హక్కు, ఆర్టికల్ 19(1)(g) వృత్తి/ఉద్యోగం నిర్వహించే స్వేచ్ఛ, ఆర్టికల్ 21 జీవించే హక్కు మరియు వ్యక్తిగత స్వేచ్ఛ వంటి ప్రాథమిక హక్కులు మహిళలకు సురక్షితమైన, గౌరవప్రదమైన జీవనం మరియు పని వాతావరణానికి రాజ్యాంగపరమైన పునాదులుగా ఉన్నాయని వివరించారు. కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ సోఫియా మాట్లాడుతూ విద్యార్థులు పోక్సో చట్టంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు, భవిష్యత్తులో తాము పనిచేసే సంస్థల్లో మహిళలకు సురక్షితమైన, సమానమైన, గౌరవప్రదమైన వాతావరణాన్ని కల్పించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకాశం పంతులు సేవలు చిరస్మరణీయం

**ప్రజాసేవకు అంకితమైన ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు -ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్**





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)** ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి వేడుకలను కర్నూలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ పాల్గొని ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఏఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబంలో జన్మించి ఎన్నో సవాళ్లను అధిగమించి ప్రజాసేవకు అంకితమైన ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు అని కొనియాడారు. ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ప్రజలకు విశిష్ట సేవలందించారని తెలిపారు.స్వాతంత్ర్య ఉద్యమంలో, ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధనలో ప్రకాశం పంతులు పోషించిన పాత్ర చరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఐలు, స్పెషల్ పార్టీ పోలీసులు, ఏఆర్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ రమాదేవికి ఎం.ఎస్.రాజు అభినందనలు



**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 23:,(రిపబ్లిక్ న్యూస్):** నూతనంగా శాసనమండలి సభ్యురాలిగా ఎన్నికైన దళవాయి రమాదేవి శనివారం మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు, శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షుడు ఎం.ఎస్.రాజును అనంతపురంలోని ఆయన నివాసంలో కుటుంబ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. అనంతరం రమాదేవిని కూడా ఎం.ఎస్.రాజు శాలువా కప్పి, పూలబొకే అందజేసి అభినందించారు. తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేసిన కార్యకర్త శాసనమండలిలో అడుగుపెట్టడం సంతోషకరమని ఎం.ఎస్.రాజు పేర్కొన్నారు. పార్టీ కోసం రమాదేవి మరింత ఉత్సాహంతో పనిచేయాలని, శాసనమండలి సభ్యురాలిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు అండగా నిలవాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు టీడీపీలో తగిన గుర్తింపు, అవకాశాలు లభిస్తాయని రమాదేవి తన ప్రస్థానంతో మరోసారి నిరూపించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా రమాదేవి ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజుకు కృతజ్ఞతలు తెలిపారు



## ఎమ్మెల్యే అమిలినేనిని కలిసిన ఎమ్మెల్సీ రమాదేవి

**కళ్యాణదుర్గం సంక్షేమం, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన అనంతపురం జిల్లా వడ్డెర సామాజిక వర్గానికి చెందిన దళవాయి రమాదేవి ఆదివారం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. కళ్యాణదుర్గంలోని ఎమ్మెల్యే స్వగృహం "బృందావనం"లో జరిగిన ఈ భేటీలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు నూతన ఎమ్మెల్సీ దళవాయి రమాదేవికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా రమాదేవి ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాకు చెందిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన మహిళకు ఎమ్మెల్సీ పదవి దక్కడం పట్ల పలువురు నేతలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ భేటీలో ఇరువురు నేతలు జిల్లాకు సంబంధించిన పలు అంశాలపై చర్చించుకున్నట్లు తెలిసింది.

## ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన డిఆర్ఓ రాము నాయక్



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్).** ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్ కలెక్టరేట్ ఎ ఓ సుభాకర్, డిప్యూటీ తాసిల్దార్ ఇమ్రాన్ హుస్సేన్ తో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా టంగుటూరి ప్రకాశం పంతులు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన పోరాటం, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య విలువలు, దేశభక్తి, ప్రజా సంక్షేమం కోసం ప్రకాశం పంతులు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని డీఆర్వో సూచించారు.

## నేడు కలెక్టరేట్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ



**నంద్యాల బ్యూరో, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్).** జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో 24వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# రౌడీ షీటర్లకు పోలీసుల కౌన్సిలింగ్

**నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలి.. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి**






**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)** జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు కర్నూలు పోలీసులు చర్యలు ముమ్మరం చేశారు. కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రౌడీ షీటర్లు, నేర చరిత్ర కలిగినవారు, చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. నేర ప్రవృత్తిని విడనాడి సత్ప్రవర్తనతో జీవించాలని సూచించారు. కుటుంబ సభ్యులు, సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పూర్తిగా దూరంగా ఉండాలని హితవు పలికారు.
ఇకపై ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని, నేరాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారులు హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడకుండా ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు.ద

## భారీ పేకాట శిబిరంపై పోలీసులు మెరుపు దాడి



**చౌడేపల్లి ప్రతినిధి ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్** అన్నమయ్య జిల్లా చౌడేపల్లి మండలం దిగుపల్లి పంచాయతీ ప్రజలని బోయకొండ భవాని నగర్ లో నిర్వహిస్తున్న భారీ పేకాట శిబిరంపై సిఐ పి.సాయి ప్రసాద్ సిబ్బంది దాడి చేశారు. బోయకొండ భవాని నగర్ లోని డిసూర్ రూముల వెనుక భాగంలో వీధిలైటు వెలుగులో పేకాట ఆడుతున్నారని సమాచారంతో చౌడేపల్లి ఎస్సై చిన్న రెడ్డప్ప వారి బృందం ఉమ్మడిగా దాడులు నిర్వహించి 24 మందిని ,3 కార్లు, రూ.5,03000(ఐదు లక్షల మూడువేల రూపాయలు) నగదు,18 సెల్ ఫోన్లు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని, వీరందరూ అనంతపురం కడప జిల్లాలో చెందిన వ్యక్తులుగా పోలీసులు గుర్తించారు. నిందితులపై చౌడేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఎస్ఐఆర్ -2026 లో భాగంగా వాల్మీకినగర్, బుద్ధానగర్ లలో ప్రత్యేక క్యాంపులు:- బిఎల్ఓ షేక్.ముర్తుజావలి



**పాములపాడు ఆగష్టు-23 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, మిట్టకందల మజారా వాల్మీకి నగర్, బుద్ధానగర్ గ్రామాలలో ఎలక్షన్ కమిషన్ మరియు నంద్యాల జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా, తహసిల్దార్ జి.సుభద్రమ్మ ల ఆదేశాల మేరకు ఓటర్ల కోసం ప్రత్యేక క్యాంపు లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎల్ఓ షేక్.ముర్తుజావలి మాట్లాడుతూ ఓటర్ల మార్పులు, చేర్పులు చేసుకోవడం కోసం మరియు ఒక వార్డు నుంచి మరొక వార్డు కు, అలాగే 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కొత్త ఓటు నమోదు కోసం, ఇంకా ఒక నియోజకవర్గం నుంచి మన వార్డ్ కు మార్చుకోవడానికి వీలు ఉందని ఎస్ఐఆర్ ప్రత్యేక క్యాంపులో తెలిపారు. ఈ 224 బూత్ కి సంబందించిన ఓటర్లు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ కల్చరల్ అధ్యక్షులు భావన వినోద్ కుమార్, తలారి లింగాల.రాము, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రిస్క్రిప్షన్ లేకుండా హెచ్ వన్, ఎన్ ఆర్ ఎక్స్ విక్రయాలు వద్దు.






**ఆళ్లగడ్డ ఆగష్టు 23 రిపబ్లిక్ న్యూస్ :**ప్రభుత్వ గుర్తింపు పొందిన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ ఉంటేనే హెచ్ వన్, ఎన్ ఆర్ ఎక్స్ డ్రగ్స్ ను మెడికల్ స్టోర్ వారు విక్రయించాలని నంద్యాల డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న సూచించారు. ఆళ్లగడ్డ మరియు చాగలమర్రి పట్టణ మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మెడికల్ స్టోర్లలో మందుల విక్రయాలలోపాటించాల్సిన నిబంధనలు, సలహాలు, సూచనలను వివరించారు. హెచ్ వన్, ఎన్ఆర్ఎక్స్ కేటగిరీ మందులను డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అస్సలు విక్రయించరాదు అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు అన్నారు. ప్రతి బిల్లును, స్టాక్ రిజిస్టర్ ను సరిగా నిర్వహించాలిఅన్నారు. గడువు ముగిసిన మందులను విక్రయించరాదన్నారు. షాపులో లైసెన్స్ బోర్డు కనిపించేలా ఉంచాలన్నారు. అనంతరం ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన విజయభాస్కర్ ను, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న ను ఆళ్లగడ్డ మరియు చాగలమర్రి పట్టణ మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా ఏపీ ఫార్మసీ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ విజయభాస్కర్ మాట్లాడుతూ రిజిస్టర్డ్ ఫార్మాసిస్టులకు ఎటువంటి రెన్యూవల్స్ మరియు రిజిస్ట్రేషన్ ఇబ్బందులు, సమస్యలు ఉన్నా ధైర్యంగా పరిష్కరించడానికి కృషి చేస్తాం. ప్రభుత్వ నిబంధనల మేరకు వ్యాపారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్ర ,నాగేంద్ర తదితర ఆళ్లగడ్డ మరియు చాగలమర్రి మెడికల్ స్టోర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకలకు హాజరైన భూమా కిషోర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ఆగష్టు 23 రిపబ్లిక్ న్యూస్**



ఆళ్లగడ్డ లోని పలు వివాహ వేడుకలకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి పాల్గొన్నారు ఆళ్లగడ్డలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్లో జరిగిన చాకరాజువేముల గ్రామానికి చెందిన భూమా ప్రసాద్ రెడ్డి కుమారుడి వివాహానికి హాజరై నూతన వదువరులను ఆశీర్వాదించారు, నంద్యాల పట్టణం లోని బాలాజి కల్యాణ మండపం లో జరిగిన బండి తిరుపాల్ రెడ్డి కుమార్తె వివాహానికి, అహోబిలం గ్రామం లో స్వాతి గెస్ట్ హౌస్ లో జరిగిన మిట్టపల్లె పుల్లయ్య కుమార్తె వివాహానికి, ఆళ్లగడ్డ లోని శ్రీరామ కల్యాణ మండపంలో జరిగిన నెలంపాడుకు చెందిన నారెడ్డి లక్ష్మి నారాయణరెడ్డి కుమారుడి వివాహలకు హాజరై నూతన వదువరులను ఆశీర్వాడించినరు.

## టంగుటూరు ప్రకాశం పంతులు జయంతి వేడుకలు

**ఆళ్లగడ్డ ఆగష్టు 23రిపబ్లిక్ న్యూస్**



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశ పంతులు జయంతిని పురస్కరించుకొని నేడు అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ పాలసాగరంలోని ప్రభుత్వ ఎస్టి బాలుర వసతిగృహం లో హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎం ఖాదర్ హుస్సేన్ విద్యార్థులతో కలిసి ప్రకాశం పంతులు చిత్రపటానికి పూలమాల అర్పించి భారత్ మాతాకీ జై,టంగుటూరి ప్రకాశం పంతులు జై వందేమాతరం జై భారత్ అంటూ నినాదాలతో ఘనమైన నివాళులర్పించి దేశభక్తిలో స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా అపుస్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ అధ్యక్షులు టి అమీర్ బాషా మాట్లాడుతూ టంగుటూరి ప్రకాశం పంతులు పేరు చెప్తేనే తెలుగువారి గుండెల్లో గర్వం ఉప్పొంగుతుంది భారత స్వాతంత్ర పోరాటంలో తెగువచూపి బ్రిటిష్ వారిని గడగడలాడించిన తెలుగువాడు టంగుటూరి ప్రకాశం పంతులు . బ్రిటిష్ సైమాన్ కమిషన్ కు వ్యతిరేకంగా బ్రిటీష్ వారి పోలీసుల తుపాకి గుళ్ళకి తన గుండెను ఎదురొడ్డి పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు నీతివంతమైన రాజకీయాలకు ప్రతీకగా ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా ఖ్యాతిగాంచి ఆంధ్రుల హృదయాలలో చిరస్మనీయుడుగా నిలిచిపోయాడు ఆంధ్ర ప్రజల ఆవేశానికి అంకుటిత ధైర్యసహసాలకు అసమాన త్యాగనిరతికి టంగుటూరి ప్రకాశం పంతులు స్ఫూర్తిగా నిలిచారు అంటూ కొనియాడారు

## రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవం

### హాజరైన గంగుల ప్రభాకర్ రెడ్డి





**ఆళ్లగడ్డ ఆగష్టు 23రిపబ్లిక్ న్యూస్** వైస్సార్ కాంగ్రెస్ పార్టీ కర్నూల్ జిల్లా పరిశీలకులు మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి పెరాయిపల్లె గ్రామంలో జరిగిన శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవనికి హాజరై ప్రత్యేక పూజలు చేసి స్వామి వారి ఆశీర్వాదలు పొందారు. ఉదయం పలు వివాహ కార్యక్రమాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి వెంట వైస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి భూమా కిషోర్ రెడ్డి, ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు గజ్జెల రాఘవేంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ కులూరు నరసింహ రెడ్డి, పేరయిపల్లె భూపాల్ రెడ్డి, గూబగుండం రామక్రిష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార సిద్దేశ్వర స్వామి వారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే



**బండి ఆత్మకూరు, ఆగస్టు 23, (రిపబ్లిక్ న్యూస్):-** నల్లమల అటవీ ప్రాంతంలోని శ్రీ గంగా ఉమా సమేత ఓంకార సిద్దేశ్వర స్వామి వారు వెలసిన ఓంకార క్షేత్రంలో శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. ఆదివారం ఆయన ఓంకార క్షేత్రానికి చేరుకొని అక్కడ శ్రీసిద్దేశ్వర స్వామి, ఉమాదేవి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన సింగవరం గ్రామంలో వైసీపీ నాయకుడి ఇంట జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట మండల కన్వీనర్ బారెడ్డి భాస్కర్ రెడ్డి, ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి, ఎంపీటీసీ చింతల రామయ్య లతో పాటు స్థానిక నాయకులు బురుగయ్య, శ్రీనివాసులు, మహబూబ్ బాషా,ఇతర వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలులో ఘనంగా ప్రారంభమైన సీబీఎస్ఈ సౌత్ జోన్-1 ఆర్చరీ పోటీలు

**650 పాఠశాలల నుంచి 2,000 మందికి పైగా విద్యార్థుల హాజరు.. - క్రీడా నగరంగా కర్నూలుకు మరో ఘనత**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ ఆగస్టు 23)**

కర్నూలు నగరంలోని రిడ్జ్ స్కూల్ వేదికగా సీబీఎస్ఈ సౌత్ జోన్-1 స్థాయి ఆర్చరీ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ప్రతిష్ఠాత్మక పోటీల్లో దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సుమారు 650 పాఠశాలల నుంచి 2,000 మందికి పైగా విద్యార్థులు పాల్గొంటున్నారు. ఇంత భారీ స్థాయిలో ఆర్చరీ పోటీలు కర్నూలులో నిర్వహించడం నగర క్రీడా చరిత్రలో విశేషంగా నిలిచింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు, పారిశ్రామికవేత్త టీజీ వెంకటేష్, ఎన్‌సీసీ గర్ల్స్ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ జోబి ఫిలిప్, రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విద్యార్థుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం క్రీడాకారులను అభినందించారు.

**క్రీడలతో విద్యార్థుల్లో సమగ్ర వికాసం**

ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితంలో క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ప్రశాంతత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, ఏకాగ్రత, పట్టుదల వంటి లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. విలువిద్య భారతదేశపు ప్రాచీన క్రీడా సంప్రదాయాల్లో ఒకటని పేర్కొన్న ఆయన, శ్రీరాముడు, అర్జునుడు వంటి మహనీయుల విలువిద్యా నైపుణ్యాలను గుర్తుచేశారు. ఆర్చరీ ద్వారా ఏకాగ్రత, స్వీయ నియంత్రణ, సహనం, కంటి-చేతి సమన్వయం, లక్ష్యంపై దృష్టి వంటి నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. పోటీల సమయంలో ఒత్తిడిని నియంత్రించుకుని ప్రశాంతంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. తనకు వ్యక్తిగతంగా క్రీడలంటే ఎంతో ఇష్టమని, కర్నూలు నగరంలోని ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంల అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని టీజీ వెంకటేష్ తెలిపారు. ప్రతి విద్యార్థి ప్రతిరోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆరోగ్యవంతమైన యువతే బలమైన సమాజానికి పునాది అని పేర్కొన్నారు.

**రిడ్జ్ స్కూల్‌కు అవకాశం రావడం గర్వకారణం**

రవీంద్ర విద్యాసంస్థల వ్యవస్థాపకులు జి. పుల్లయ్య మాట్లాడుతూ సీబీఎస్ఈ సౌత్ జోన్-1 స్థాయి ఆర్చరీ పోటీలను నిర్వహించే అవకాశం రిడ్జ్ స్కూల్‌కు రావడం ఎంతో సంతోషకరమన్నారు. గతంలో సీబీఎస్ఈ క్లస్టర్ స్థాయి ఫుట్‌బాల్ పోటీలకు రిడ్జ్ స్కూల్ వేదికగా నిలిచిందని, ప్రస్తుతం ఆర్చరీ పోటీలకు వేదిక కావడం కర్నూలుకు గర్వకారణమన్నారు.

ఇలాంటి పోటీల ద్వారా క్రీడా ప్రతిభను ప్రదర్శించడంతో పాటు వివిధ ప్రాంతాల భాషలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు, వస్త్రధారణను పరస్పరం తెలుసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. క్రీడలు విద్యార్థుల్లో స్నేహభావం, జట్టు స్ఫూర్తి, పరస్పర గౌరవాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు దోహదపడతాయని అన్నారు.

రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ జి.వి.ఎం. మోహన్ కుమార్ మాట్లాడుతూ గతంలో కర్నూలు నగరంలో వాలీబాల్, ఫుట్‌బాల్, హాకీ వంటి క్రీడలకు ఎక్కువ ప్రాధాన్యత ఉండేదని, ప్రస్తుతం ఆర్చరీ వంటి ప్రత్యేక క్రీడలకు కూడా నగరం వేదికగా మారడం సంతోషకరమన్నారు.



జాతీయస్థాయి పోటీల నిర్వహణతో కర్నూలుకు క్రీడా నగరంగా మరింత గుర్తింపు లభించే అవకాశం ఉందన్నారు.

**జెండా ఊపి పోటీలకు శ్రీకారం**

అనంతరం కల్నల్ జోబి ఫిలిప్ జెండా ఊపి ఆర్చరీ పోటీలను అధికారికంగా ప్రారంభించారు. వివిధ రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు మార్చ్‌ఫాస్ట్‌లో పాల్గొని క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించారు. అనంతరం వివిధ విభాగాల్లో పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో రిడ్జ్ స్కూల్ సీఈవో జి. గోపీనాథ్, కో-సీఈవో సౌమ్య గోపీనాథ్, రవీంద్ర విద్యాసంస్థల వైస్ చైర్మన్ జి. వంశీధర్, స్కూల్ డీన్ రాజేంద్రన్, ప్రిన్సిపల్ రాజ్ కమల్, ఉపాధ్యాయులు, సీబీఎస్ఈ అధికారులు, కోచ్‌లు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో దేశ భవిష్యత్తు క్రీడా ప్రతిభగా ఎదగనున్న యువ ఆర్చర్లు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించనున్నారు. ప్రతిష్ఠాత్మక సీబీఎస్ఈ ఆర్చరీ పోటీలకు వేదికగా నిలిచిన కర్నూలు నగరం మరోసారి క్రీడాభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది.

# వ్యవసాయంతో సుస్థిర సాగు రైతుకు లాభం నేలకు ఆరోగ్యం

**కోయిలకుంట్ల ఆగస్ట్ 23 రిపబ్లిక్ న్యూస్**




కోయిలకుంట్ల మండలంలో వీఓ పాయింట్ పర్సన్స్‌కు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శిక్షణను శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ డీపీఎం శ్రీ సలాం, కోయిలకుంట్ల ఏపీఎం శ్రీ శేఖర్, ఎన్‌ఎఫ్‌ఏ శ్రీ రవీంద్రాచారి, కలాం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయం ప్రాధాన్యత, రైతులకు అందించాల్సిన సాంకేతిక సహకారం, గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించే విధానాలపై అవగాహన కల్పించారు. అడిషనల్ డీపీఎం సలాం మాట్లాడుతూ దీ=జలు, ఞా పాయింట్ పర్సన్స్ పాత్రలు, విధులు, బాధ్యతలను వివరించారు. రైతులకు అవసరమైన ప్రకృతి వ్యవసాయ ఇన్‌పుట్స్‌ను దీ=జల ద్వారా అందుబాటులో ఉంచడంతో పాటు, సరైన సమయంలో సాంకేతిక సమాచారం అందించాలని సూచించారు. ఎన్‌ఎఫ్‌ఏ రవీంద్రాచారి ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ ప్రాధాన్యతను వివరించారు. రైతులు పండించిన నాణ్యమైన ఉత్పత్తులకు మెరుగైన మార్కెటింగ్ అవకాశాలు కల్పించి, వారికి అధిక ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. TOT మద్దయ్య A`Grade, ATM మోడల్స్‌పై అవగాహన కల్పించగా, స్టేట్ ట్రైనర్ శివరామయ్య ఆధ్వర్యంలో ఞా పాయింట్ పర్సన్స్‌కు జీవామృతం, ఘనజీవామృతం తయారీపై ప్రాక్టికల్ శిక్షణ నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న వారు స్వయంగా వాటిని తయారు చేసి, తయారీ విధానం, వినియోగం, పంటలకు కలిగే ప్రయోజనాలను తెలుసుకున్నారు.

ప్రకృతి వ్యవసాయం ద్వారా సాగు ఖర్చులను తగ్గించి, నేల ఆరోగ్యాన్ని కాపాడుతూ నాణ్యమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు రైతు కుటుంబాల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా గ్రామస్థాయిలో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శిక్షణలో సూచించారు.

# ఏపీఎండిసి ఉద్యోగుల పిల్లలకు మొండిచేయి

**స్థానికేతరులకు పెద్ద పేట తల్లెం ఆగ్రహం - జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలి.**





**రైల్వే కోడూరు ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్.**

ఓబులవారిపల్లె మండలం, మంగంపేట గ్రామ పంచాయతీ పరిధిలో ఏపీఎండీసీ కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి ఎస్ ఆర్ ) కింద ఏర్పాటు చేసిన ఏపీఎండీసీ పబ్లిక్ స్కూల్లో కార్పొరేషన్ కార్మికుల పిల్లలకు ప్రాధాన్యత ఇవ్వడం మరిచి స్థానికేతరులకు పెద్దపీట వేస్తూ కార్మికుల పిల్లలకు మొండి చేయిచూపుతూ సంస్థ లక్ష్యాలను తుంగలో తొక్కి కార్మికులను ఆవేదనకు గురి చేస్తున్నారని ఇది సహించరాని నేరమని తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు, ఓబులవారిపల్లె మండలం మంగంపేట లో ఆదివారం రాయలసీమ జోన్ బూత్ కమిటీ అధ్యక్షులు డి ఆర్ యు సిసి సభ్యులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి మరియు స్థానిక విద్యార్థుల తల్లిదండ్రులు మీడియా సమావేశంలో మాట్లాడుతూ

2018లో ఏర్పాటు చేసిన ఈ పబ్లిక్ స్కూల్‌లో స్థానిక డేంజర్ జోన్ పరిధిలోని గ్రామాల పిల్లలకు, కార్మికులు, డ్రైవర్లు, క్లీనర్లు, ఏపీఎండీసీ ఉద్యోగుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని యాజమాన్యం గతంలో హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. కానీ, నేడు స్థానిక పిల్లలకు సీట్లు ఇవ్వకుండా, దరఖాస్తు ఫారమ్ పేరిట ఒక్కొక్కరి వద్ద రూ. 300 వసూలు చేసి తిరస్కరించడం అత్యంత విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల నుండి దరఖాస్తులు స్వీకరించి, సీట్లు లేవని చెప్పడం తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందన్నారు.

విద్యా నాణ్యత లోపం అదనపు ఫీజుల భారం స్కూల్ యాజమాన్యం ఒంటెద్దు పోకడలకు అద్దం పడుతుందని, ఇది తీవ్ర ఆక్షేపనీయమని, నియంతృత్వ పోకడకు నిలువుటద్దంలా ఉందన్నారు, ఏపీ ఎమ్ డి సి స్కూల్ యాజమాన్యం తీరు మార్చుకొని

మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని సులోరియాలో ఏపీఎండీసీ నడుపుతున్న స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను, విద్యార్థులకు యూనిఫాం, షూస్, బుక్కులు ఇచ్చి స్థానికులకు ఉచిత విద్య మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నారని, ఇదే విధానాన్ని మంగంపేట ఏపీఎండిసి స్కూల్లో అమలు చేయాలన్నారు,కానీ మంగంపేటలో కూడా ఉచిత విద్య ,బుక్స్ ,షూస్ ఫీజు లేకుండా ఏర్పాటు చెయ్యాలన్నారు దానికి భిన్నంగా మంగంపేట స్కూల్‌లో మాత్రం సాధారణ సిలబస్ పెట్టి నాణ్యత లేని విద్యను అందిస్తున్నారని మండిపడ్డారు. స్కూల్‌లో కనీసం విద్యార్థులకు సరిపడా లైబ్రరీ సౌకర్యం కూడా లేకపోవడం శోచనీయమన్నారు. రూ. 2,500 ఉండే పుస్తకాల ధరలను రూ. 6,000 నుండి రూ. 15,000 వరకు పెంచడమే కాకుండా, స్కూల్ ఫీజులను సైతం రూ. 6,000 నుండి రూ. 9,000 వరకు అదనంగా పెంచి తల్లిదండ్రులపై తీవ్ర భారం మోపుతున్నారని విమర్శించారు.

గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధుల చొరవతో మధ్యాహ్న భోజన పథకం, , కంప్యూటర్ వ్యవస్థలను అందుబాటులోకి తెచ్చినప్పటికీ, నేడు ప్రైవేట్ యాజమాన్యం చేతుల్లోకి వెళ్లడంతో విద్యా ప్రమాణాలు క్షీణించాయని ఆరోపించారు. మంగంపేట నుంచి వందల కోట్ల రూపాయల ఆదాయం పొందుతున్న ఏపీఎండీసీ, స్థానిక పిల్లల చదువుల పట్ల నిర్లక్ష్యం వహించడం సరికాదన్నారు.

ఈ సమస్యలపై తక్షణమే జిల్లా కలెక్టర్ విచారణ జరిపి బాధితులకు తగిన న్యాయం చేయాలని అదేవిధంగా మంగంపేట ఏపీఎండీసీ స్కూల్‌లో సీబీఎస్ఈ సిలబస్‌ను అమలు చేయాలని, స్థానిక పిల్లలందరికీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం తీరు మారకపోతే హైకోర్టు న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తల్లెం భరత్ కుమార్ రెడ్డి, అందే వెంకటేష్,మొగిలి నవీన్, చంటి, శివ కుమార్ రెడ్డి, భార్గవి, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# సీమకు నీళ్లు విడుదల చేయాలి

**ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు**

**వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి**

**అనంతపురం ప్రతినిధి, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** ఎల్‌నినో ప్రభావంతో ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగు, సాగునీటితో పాటు పశుగ్రాసం కొరత తీవ్రతరం కానుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. అనంతపురంలోని వైసీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**45 శాతం మాత్రమే పంటలు సాగులోకి వచ్చాయి**

ఎల్‌నినో ప్రభావం ఆగస్టులో తగ్గుతుందని భావించినప్పటికీ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయని, ప్రభుత్వం ముందస్తు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టడంలో విఫలమైందని విమర్శించారు. ప్రస్తుత ఖరీఫ్‌లో అనంతపురం జిల్లాలో 45 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 53 శాతం లోటు వర్షపాతం నమోదైందని తెలిపారు. అనంతపురంలో 55 శాతం, శ్రీ సత్యసాయి జిల్లాలో 45 శాతం మాత్రమే పంటలు సాగులోకి వచ్చాయని, సాగు చేసిన పంటలు సైతం వాడుముఖం పట్టడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు.




గత ఖరీఫ్‌లో సాగు విస్తీర్ణం తగ్గడంతో పశుగ్రాసం కొరత కూడా తీవ్రంగా ఉందని, గ్రామాల్లో గడ్డివాములు కనిపించని పరిస్థితి నెలకొందని తెలిపారు.

**పూర్తి సామర్థ్యంతో రాయలసీమకు నీటిని అందించాలి**

శ్రీశైలం జలాశయంలో నీటి లభ్యత ఉన్నప్పటికీ రాయలసీమకు అవసరమైన నీటిని తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆరోపించారు. తుంగభద్ర నుంచి జిల్లాకు రావాల్సిన నీటి వాటా తగ్గుతోందని, హెచ్ఎన్ఎస్ఎస్ ద్వారా కూడా ఆశించిన స్థాయిలో నీరు అందడం లేదని అన్నారు. హంద్రీనీవా సామర్థ్యాన్ని 3,850 క్యూసెక్కులకు పెంచామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రస్తుతం 2,800 నుంచి 3,000 క్యూసెక్కుల మేరకే నీరు వస్తోందని, 12 పంపులు పనిచేయడం లేదని ఆరోపించారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ సామర్థ్యం 40 వేల క్యూసెక్కులు ఉన్నప్పటికీ తక్కువ పరిమాణంలోనే నీటిని విడుదల చేస్తున్నారని పేర్కొన్నారు. రెండు ప్రాజెక్టులను పూర్తి సామర్థ్యంతో వినియోగించి రాయలసీమకు నీటిని అందించాలని డిమాండ్ చేశారు.

**25 టీఎంసీల నీటిని తీసుకువచ్చేలా చొరవ చూపాలి**

హెచ్ఎల్ఎంసీ, నార్త్ కెనాల్, సౌత్ కెనాల్, జీబీజీ పరిధిలో సాగవుతున్న ఆరుతడి పంటలకు అవసరమైన నీటిని అందించాలని కోరారు. ఉద్యాన పంటలు ఎండిపోకుండా రక్షక తడులు, పశుగ్రాసం కొరత నివారణకు బోర్లు ఉన్న రైతులను ప్రోత్సహించి మేత పంటలు సాగు చేయించాలని సూచించారు. వర్షాభావంతో పంటలు సాగు చేయలేకపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా అందించాలని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా సమష్టిగా ముఖ్యమంత్రిని కలిసి రాయలసీమకు అధికంగా నీటిని విడుదల చేయాలని కోరాలని సూచించారు. హంద్రీనీవా ద్వారా కనీసం 25 టీఎంసీల నీటిని జిల్లాకు తీసుకువచ్చేలా చొరవ చూపాలని, శ్రీశైలం నుంచి రాయలసీమకు ఎక్కువ నీరు అందించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు.

# సమస్యలపై శాసనమండలిలో గళం విప్పాలి

**సచివాలయ ఉద్యోగుల జేఏసీ**

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా రాష్ట్ర శాసనమండలిలో తమ గళం వినిపించాలని జిల్లా గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల జేఏసీ నాయకులు ఎమ్మెల్సీ వడ్డే దలవాయి రమాదేవిని కోరారు. రాష్ట్ర గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యురాలిగా ఎంపికైన రమాదేవిని శనివారం జిల్లా జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సర్వీసు సమస్యలను ఆమె దృష్టికి తీసుకెళ్లారు.



**పరిష్కారానికి తనవంతు కృషి చేస్తా ... ఎమ్మెల్సీ**

గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రజా సేవలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేయడంలో ఉద్యోగులు కీలకంగా పనిచేస్తున్నప్పటికీ, వారి సర్వీసుకు సంబంధించిన పలు సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదని జేఏసీ నాయకులు తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగులకు స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ ఏర్పాటు చేయాలని, నోషనల్ ఇంక్రిమెంట్స్ సమస్యను పరిష్కరించాలని, ఆటోమేటిక్ అడ్వాన్స్ స్కీమ్‌ను అమలు చేయాలని కోరారు. ఈ అంశాలపై శాసనమండలిలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ఉద్యోగులకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని ఎమ్మెల్సీ రమాదేవికి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్సీ హామీ ఇచ్చినట్లు జేఏసీ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా జేఏసీ నాయకులు సుధాకర్, లక్ష్మీనారాయణ, మల్లికార్జున, వరప్రసాద్, శివశంకరయ్య, విమల, ఓం ప్రకాష్, మహేష్ నాయక్, రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రహరీ కూలి విద్యార్థి మృతి

**మరో విద్యార్థికి తీవ్ర గాయాలు**

**శెట్టూరు క్రైమ్, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** అల్లారుముద్దుగా పెంచిన తమ పిల్లలు చదువుకుని ప్రయోజకులవుతారని ఆశించిన తల్లిదండ్రులకు తీరని విషాదం మిగిలింది. ప్రభుత్వ వసతిగృహంలో చేర్పించి తమ పిల్లల భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా బిడ్డను కోల్పోవాల్సి వచ్చిందంటూ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

**మల్లేపల్లికి చెందిన విద్యార్థి హర్షవర్ధన్ మృతి**

మృతిచెందిన విద్యార్థి హర్షవర్ధన్ మల్లేపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిగా గుర్తించారు. శెట్టూరు సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహంలో ఉంటూ ఎనిమిదో తరగతి చదువుతున్నాడన్నారు. గాయపడిన అక్షయ్ కుందుర్పి మండలం బసాపురం గ్రామానికి చెందిన విద్యార్థి అని తెలిపారు. హర్షవర్ధన్ మృతితో అతడి కుటుంబంలో విషాదం నెలకొంది.

**శిథిలావస్థలో ఉన్న నిర్మాణాలను వెంటనే తొలగించాలి**

శెట్టూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలుర వసతిగృహం సమీపంలో శిథిలావస్థలో ఉన్న గోడ ఒక్కసారిగా కూలిపడటంతో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి హర్షవర్ధన్ మృతి చెందగా, మరో విద్యార్థి అక్షయ్ తీవ్రంగా గాయపడ్డాడు. హాస్టల్‌కు సమీపంలోని పాడుబడిన భవనం వద్దకు విద్యార్థులు వెళ్లిన సమయంలో



ఈ ప్రమాదం జరిగినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదకరంగా ఉన్న గోడ ఒక్కసారిగా కూలిపోవడంతో ఇద్దరు విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే స్పందించి విద్యార్థులను బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. అయితే హర్షవర్ధన్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారని తెలిపారు. తీవ్రంగా గాయపడిన అక్షయ్‌ను మెరుగైన వైద్యం కోసం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు.

**శిథిలావస్థలో ఉన్న భవనం, గోడలు ప్రమాదకరం**

ఘటన విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు, హాస్టల్ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శిథిలావస్థలో ఉన్న భవనం, గోడలు ప్రమాదకరంగా ఉన్నప్పటికీ వాటిపై అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ దుర్ఘటన చోటుచేసుకుందని స్థానికులు, తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులు సంచరించే ప్రాంతాల్లో ప్రమాదకర నిర్మాణాలను గుర్తించి



తొలగించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని హాస్టల్ పరిసరాలను పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ప్రమాదకరంగా ఉన్న శిథిల నిర్మాణాలను వెంటనే తొలగించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థుల భద్రత పట్ల నిర్లక్ష్యానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఈడిగ/గౌడ్ ఉద్యోగుల కొత్త కమిటీ

**అధ్యక్షుడిగా గుమ్మడం ఆదినారాయణ -ప్రధాన కార్యదర్శిగా జె. అశోక్‌కుమార్**


ప్రెసిడెంట్ ఆదినారాయణ


ట్రెజరర్ మహేష్


జనరల్ సెక్రెటరీ అశోక్ కుమార్

**అనంతపురం సంక్షేమం, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** ఈడిగ/గౌడ్ జిల్లా ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ఈడిగ/గౌడ్ సంఘం ఎన్నికల అధికారి ఈ.జి. నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల్లో నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు.

**పలువురు కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవ ఎన్నిక**

జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా గుమ్మడం ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శిగా జె. అశోక్‌కుమార్, కోశాధికారిగా ఈ. మహేశ్వరయ్య ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎస్. మనోహర్, కె. లక్ష్మీనారాయణ, సహాయ కార్యదర్శిగా విజయ్‌కుమార్‌తో పాటు పలువురు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**హక్కుల పరిరక్షణకు నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలి**

ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించారు. ఈడిగ/గౌడ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, సంఘం బలోపేతం, ఉద్యోగుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు నూతన కార్యవర్గం సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంతో పాటు సంఘ సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నూతన కార్యవర్గం బాధ్యతలు స్వీకరించడంతో సంఘ కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగుతాయని నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఆశ్రమంలో అన్నదానం వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన వి ఎన్ విశ్వనాథరెడ్డి.









**రైల్వే కోడూరు ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్.** ఓబులవారిపల్లి మండలం పెద్దఓరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంలో విఎన్ విశ్వనాథరెడ్డి యూత్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం నిరుపేదలైన మహిళలు వృద్ధ పురుషులకు దివ్యాంగులకు దుప్పట్లు వి ఎన్ విశ్వనాథరెడ్డి పంపిణీ చేసి మానవత్వాన్ని చాటుకున్నారు, ఓబులవారిపల్లె మండలం కొర్లకుంట గ్రామవాసి అయిన ఎన్నారై విశ్వనాథరెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమంకు మెయిన్ గేట్ లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని విఎన్ విశ్వనాథరెడ్డిని ఆశ్రమ చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి సంప్రదించగా ఆయన స్పందించి ఆయన తల్లిదండ్రులు వి యన్ సరళమ్మ వి యన్ రామ సుబ్బారెడ్డిలపేరు మీద మెయిన్ గేట్ ఏర్పాటుకు హామీ ఇచ్చిన అనంతరం గేటు నిర్మాణానికి విరాళం అందించారు, అనంతరం ఆశ్రమంలో ఆదివారం మధ్యాహ్నం అన్నదానం వి ఎన్ విశ్వనాథరెడ్డి మరియు వారి స్నేహితుల చేతుల మీదుగా వృద్ధులకు దివ్యాంగులకు బాలబాలికలకు అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 1:00 గంటకు విఎన్ విశ్వనాథరెడ్డి మరియు వారి స్నేహితులు స్వయంగా వడ్డించి ఆశ్రమంలోని అందరి అభిమానాన్ని సురగొన్నారు, విఎన్ విశ్వనాథరెడ్డి యూత్ సేవా బృందం మానవతా దృక్పథానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆశ్రమంలోని వృద్ధులు మహిళలు దివ్యాంగులు మరియు అవసరమా చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి మేనేజర్ దట్టం రఘురామయ్య వారికి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో విసి శివారెడ్డి, వీపి సుధా రెడ్డి, ఎం సాయి రెడ్డి, ఎం లోపు రెడ్డి, ఏ నాని రెడ్డి,ఎన్ హరి రెడ్డి, జి కార్తీక్ రెడ్డి, జి నవీన్ రెడ్డి,ఎం గౌతంరెడ్డి, ఎన్.దీపురెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శుభకార్యాలకు హాజరైన డైరెక్టర్

**అమరాపురం సంక్షేమం, ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్):** అమరాపురం మండలంలో నిర్వహించిన పలు శుభకార్యాలు, మర్యాదపూర్వక భేటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఏ పీ ఎస్ సి పి సి ఆర్) డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన వివిధ కుటుంబాలను పరామర్శించి, శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పరమేశ్వర్ కుమారుడి వివాహ వేడుకకు హాజరైన శ్రీనివాస్‌మూర్తి నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం హేమావతి పాపేగోడ వద్ద నూతనంగా నిర్మించిన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. అనంతరం అమరాపురం మండల మాజీ ఎంపీపీ మీనాక్షిరెడ్డి నివాసానికి వెళ్లి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనను కలుసుకుని పలకరించారు. కార్యక్రమంలో అమరాపురం మండల సింగిల్ విండో అధ్యక్షుడు గణేష్, టీఎన్‌టీయూసీ కార్యదర్శి మంజన్న, డీలర్ల సంఘం అధ్యక్షుడు తుప్పేస్వామి, కృష్ణమూర్తి, ఓంకార్‌స్వామి, క్లస్టర్ కృష్ణమూర్తితో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# శ్రీ శ్రీ శ్రీ భగవాన్ వెంకయ్య స్వామి ఆరాధనోత్సవం లో పాల్గొన్న ద్వజారెడ్డి -మహిళలకు వస్త్రాలు పంపిణీ.

**రైల్వే కోడూరు ఆగస్టు 23 రిపబ్లిక్ న్యూస్.** మండల కేంద్రం రైల్వేకోడూరులోని శ్రీశ్రీశ్రీ వెంకటస్వామి ఆరాధన ఉత్సవ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మరియు రైల్వే కోడూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రామిరెడ్డి ద్వజా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం ఆరాధనోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నమహిళా భక్తులకు వస్త్రాలు పంపిణీ చేసి, మానవత్వాన్ని చాటుకుని భక్తులకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆర్ వి రమణ, గోపి, సుబ్రహ్మణ్యం రాజు, ఎంపిటిసిలు మహేశ్వర్ రెడ్డి, కృష్ణారెడ్డి, ప్రసాద్ రెడ్డి, రమణ రెడ్డి, బత్తల సుబ్రహ్మణ్యం, ప్రసాద్, మాజీ ఎంపిటిసి ఆనంద్ యాదవ్, శ్రీనివాసులు రెడ్డి,అనంతరాజుపేట మైనార్టీ నాయకుడు షఫీ, రెడ్డయ్య రెడ్డి,మణి, హరి, లక్ష్మీపతి, నాగరాజు మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ఎలక్ట్రిక్ బైక్ షోరూం ప్రారంభం



**గుత్తి ఆగస్టు 23 (రిపబ్లిక్ న్యూస్ )** పట్టణంలోని అనంతపురం రోడ్డులో బీమా ఈవీ ఎలక్ట్రికల్ బైక్ షోరూంను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఈ షోరూంలో వివిధ మోడళ్ల ఎలక్ట్రిక్ స్కూటీలు, బైక్‌లు అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి పలువురు స్థానికులు, వాహన ప్రియులు హాజరై షోరూంను సందర్శించారు. ఈ సందర్భంగా షోరూం యజమాని బీమా రంగస్వామి మాట్లాడుతూ పెరుగుతున్న ఇంధన ధరలు, పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో ఎలక్ట్రిక్ వాహనాలకు ఆదరణ పెరుగుతోందన్నారు. వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల మోడళ్లను అందుబాటులో ఉంచామని తెలిపారు. ఎలక్ట్రిక్ స్కూటీల కొనుగోలుదారులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు 100 శాతం గ్యారంటీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగంతో ఇంధన ఖర్చులను తగ్గించుకోవచ్చని, పర్యావరణ పరిరక్షణకు కూడా దోహదపడుతుందని రంగస్వామి తెలిపారు. గుత్తి పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా షోరూంను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వినియోగదారులు షోరూంను సందర్శించి అందుబాటులో ఉన్న వివిధ మోడళ్ల వివరాలను తెలుసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# రాకెట్ల తయారీకి ఇస్రో గుడ్‌బై..

## ప్రైవేట్ రంగానికి కీలక బాధ్యతలు!

**ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ఇకపై లాంచ్ వెహికల్స్ తయారీ, సాధారణ శాటిలైట్ల తయారీ వంటి కార్యకలాపాల నుంచి ఇస్రో క్రమంగా తప్పుకోనుంది. ఈ బాధ్యతలను ప్రైవేట్ సంస్థలు, ప్రభుత్వ రంగ సంస్థలకు అప్పగించనుంది. ఇస్రో పరిశోధన, అత్యాధునిక సాంకేతికత అభివృద్ధి, శాస్త్రీయ ప్రయోగాలు, ప్రత్యేక మిషన్లపై మరింత దృష్టి పెట్టనుంది. బిజినెస్ టుడే నిర్వహించిన ఇండియా ఏ 100 ఎకానమీ సమ్మిట్‌లో ఇన్‌స్పేస్ చైర్మన్ డాక్టర్ పవన్ గోయెంకా ఈ విషయాన్ని వెల్లడించారు. “ఇస్రో ఇకపై ఎలాంటి లాంచ్ వెహికల్స్‌ను తయారు చేయదు. వాటి తయారీని ప్రైవేట్ రంగం లేదా ప్రభుత్వ రంగ సంస్థలు చేపడతాయి” అని ఆయన తెలిపారు. ఈ మార్పు ఇప్పటికే ప్రారంభమైంది. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించే స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (ఎస్ఎస్ఎల్వీ) సాంకేతికత, ఉత్పత్తి హక్కులను బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్)కు బదిలీ చేశారు. తదుపరి దశలో భారత్ ప్రధాన రాకెట్లైన పీఎస్ఎల్వీ (పీఎస్ఎల్వీ), ఎల్వీఎం-3 (ఎల్వీఎం3) సాంకేతికత, తయారీ కూడా ప్రైవేట్ రంగానికి బదిలీ




చేసే దిశగా చర్యలు సాగుతున్నాయి. అయితే ఈసారి ప్రభుత్వ రంగ సంస్థలకు బదులుగా ప్రైవేట్ పరిశ్రమలకే అవకాశం కల్పించనున్నట్లు గోయెంకా తెలిపారు.
ఇకపై ఇస్రో ఒక తయారీ సంస్థగా కాకుండా ప్రధానంగా పరిశోధన, అభివృద్ధి సంస్థగా పనిచేయనుంది. కొత్త సాంకేతికతలు, శాస్త్రీయ మిషన్లు, ప్రత్యేక ఉపగ్రహాలు, అధునాతన అంతరిక్ష మౌలిక వసతుల అభివృద్ధిపై దృష్టి సారించనుంది.
ఒక సాంకేతికత అభివృద్ధి చెంది వాణిజ్యపరంగా వినియోగించేందుకు సిద్ధమైన తర్వాత దానిని ప్రైవేట్ సంస్థలకు బదిలీ చేస్తామని గోయెంకా చెప్పారు. ఇప్పటివరకు ఇస్రోకు చెందిన 120 సాంకేతికతలను ప్రైవేట్ రంగానికి బదిలీ చేసినట్లు ఆయన వెల్లడించారు.
ప్రభుత్వం నిర్మిస్తున్న కొత్త లాంచ్ సెంటర్ నిర్వహణ బాధ్యతలను కూడా ప్రైవేట్ రంగానికి అప్పగించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనికి సంబంధించిన ఆపరేటర్‌ను వచ్చే నాలుగు లేదా ఐదు నెలల్లో ఖరారు చేసే అవకాశం ఉందని గోయెంకా తెలిపారు.
భారత అంతరిక్ష ఆర్థిక వ్యవస్థను ప్రస్తుతం ఉన్న సుమారు 8 బిలియన్ డాలర్ల నుంచి 2033 నాటికి 44 బిలియన్ డాలర్లకు పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ లక్ష్యాన్ని సాధించాలంటే ప్రభుత్వ డిమాండ్, అంతరిక్ష సాంకేతికతను ఇతర రంగాల్లో విస్తృతంగా వినియోగించడం, అంతర్జాతీయ మార్కెట్లలో భారత సంస్థల విస్తరణ కీలకమని గోయెంకా చెప్పారు.
ప్రభుత్వం ప్రధాన కస్టమర్‌గా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. రక్షణ శాఖ ఇప్పటికే ప్రైవేట్ సంస్థలకు 31 ఉపగ్రహాల తయారీకి ఆర్డర్ ఇచ్చిందని, ఇదే విస్తృత కార్యక్రమంలో భాగంగా మరో 21 ఉపగ్రహాలను ఇస్రో తయారు చేయనుందని తెలిపారు.

# నాభర్తను విడిచి పెట్టండి

## బ్రిటన్‌కు భారతీయ నావికుడి భార్య వినతి

**న్యూఢిల్లీ,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
రష్యా 'షాడో ఫ్లీట్'కు చెందినదిగా అనుమానిస్తున్న చమురు ట్యాంకర్‌పై ఇటీవల బ్రిటన్ దళాలు దాడి చేసి.. ఓ భారతీయుడిని అరెస్ట్ చేశాయి. ఈ ఘటనపై ఆ భారత నావికుడి భార్య మాట్లాడుతూ.. తన భర్తను బలిపశువును చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కేవలం తన యజమాని ఆదేశాలను మాత్రమే పాటించారని చెప్పారు. సదరు నౌక ఇంగ్లిష్ ఛానల్ మీదుగా ప్రయాణిస్తుండగా.. బ్రిటన్ కమాండోలు అందులోకి ప్రవేశించారు. నౌక కెప్టెన్‌గా ఉన్న 38ఏళ్ల అజయ్ పంత్‌ను అరెస్ట్ చేశారు. ఇటీవల అతడిని కోర్టులో హాజరుపర్చగా న్యాయస్థానం బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ కేసులో అతడు గరిష్ఠంగా 10ఏళ్ల జైలు శిక్షను ఎదుర్కొనే అవకాశం ఉంది. ఈ క్రమంలోనే అజయ్ భార్య రితూ పంత్ మీడియాతో మాట్లాడుతూ.. 'నౌక యజమాని వద్ద నా భర్త కేవలం ఓ ఉద్యోగి మాత్రమే. యాజమాన్యం ఎలా చెబితే అలాగే చేశారు. తాను చేసిన తప్పేంటో కూడా అర్థం కావట్లేదని ఆయన వాపోతున్నారు. చేయని తప్పునకు జైల్లో కుమిలిపోతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నౌకలో 98వేల టన్నుల చమురును అక్రమంగా రవాణా చేస్తున్నారన్నది బ్రిటన్ ఆరోపణ. నౌక కెప్టెన్‌గా కార్గోలో ఏముందో అజయ్ పంత్‌కు కచ్చితంగా తెలుసునని బ్రిటిష్ ప్రాసిక్యూషన్ కోర్టులో వాదించింది. అయితే, దీన్ని అజయ్ న్యాయవాది తోసిపుచ్చారు. కెప్టెన్ బాధ్యత కేవలం నౌకలోని కార్గోను సురక్షితంగా గమ్యస్థానానికి చేర్చడమేనని, అందులో ఏముందో వారికి తెలిసే అవకాశం లేదని అన్నారు. ఈ కేసుపై డిసెంబరు 15 నుంచి విచారణ జరగనుంది. మరోవైపు, కాన్సులార్ అనుమతితో బ్రిటన్ జైల్లో ఉన్న అజయ్ పంత్‌ను భారత విదేశాంగ శాఖ కలిసి ఘటన గురించి తెలుసుకుంది. జూన్ 14న ఈ ఘటన చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. కామెరూన్ జెండాతో ఉన్న చమురు ట్యాంకర్ 'స్మిట్రోస్'.. ఇంగ్లిష్ ఛానల్‌లో ప్రయాణిస్తున్న సమయంలో బ్రిటన్ సైనిక దళాలు అందులోకి ప్రవేశించాయి. 6 గంటలపాటు సాగిన ఈ ఆపరేషన్‌లో బ్రిటన్ రాయల్ మెరైన్ కమాండోలు, ఎన్‌సీఏ అధికారులు పాల్గొన్నారు. నౌకలో మొత్తం 24 మంది సిబ్బంది ఉండగా.. కెప్టెన్‌గా ఉన్న అజయ్‌ను బ్రిటన్ దళాలు అరెస్ట్ చేశాయి. ఉక్రెయిన్ యుద్ధం తర్వాత విధించిన ఆంక్షలను తప్పించుకునేందుకు.. రష్యా వందల సంఖ్యలో నౌకలను వివిధ దేశాల జెండాలతో నడుపుతోంది. ఈ 'షాడో ఫ్లీట్'లో భాగంగానే ఈ ట్యాంకర్ రష్యా నుంచి చమురు రవాణా చేస్తోందని బ్రిటన్ ఆరోపించింది. జూన్ 5న ఇది రష్యా పోర్టు నుంచి ఈజిప్టునకు బయల్దేరిందని పేర్కొంది. ప్రస్తుతం ఈ నౌక ఇంగ్లాండ్ దక్షిణ తీరంలో ఓ సురక్షిత స్థానంలో ఉంది.

# తక్కువ పెట్టుబడి, లక్షల్లో ఆదాయం..

## మహిళల కోసం ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 'చాయ్ రాస్తా' పథకం

**ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
ఏపీలో మహిళా సాధికారత, స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 'ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త' అనే నినాదాన్ని నిజం చేసే దిశగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా మహిళలు తక్కువ పెట్టుబడితో గౌరవప్రదమైన ఆదాయం సంపాదించేందుకు 'చాయ్ రాస్తా' పేరుతో సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. డీఆర్‌డీఏ-సెర్ప్ ఆధ్వర్యంలో ఈ పథకం అమలు కానుండగా, తొలి దశలో అనంతపురం జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభమైంది.

**ఏమిటీ 'చాయ్ రాస్తా' పథకం?**
రాష్ట్రంలోని మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఇందుకోసం డీఆర్‌డీఏ-సెర్ప్, 'చాయ్ రాస్తా' అనే బ్రాండ్‌తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పథకం కింద ఎంపికైన మహిళలకు ఫ్రాంచైజ్ పద్ధతిలో ఆధునిక టీ స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తారు. కేవలం టీ, కాఫీ అమ్మడమే కాకుండా బిస్కెట్లు, కూల్ డ్రింక్స్ వంటి ఇతర చిరుతిళ్లను కూడా విక్రయించుకునే వెసులుబాటు ఉంటుంది. ఈ ఫ్రాంచైజ్ తీసుకున్న వారికి వ్యాపారం కోసం అవసరమైన కంటైనర్, ప్రాథమిక సరుకులు, ఇతర సామగ్రిని అందిస్తారు. అంతేగాక వ్యాపారానికి అత్యంత కీలకమైన లొకేషన్ సర్వే, అవసరమైన లైసెన్సులు, డాక్యుమెంటేషన్, మార్కెటింగ్, వ్యాపార నిర్వహణలో శిక్షణ వంటి అన్ని విషయాల్లోనూ సంస్థ పూర్తి సహాయ సహకారాలు అందిస్తుంది.

**ప్రభుత్వం అందించే ఆర్థిక చేయూత**
చాయ్ రాస్తా ఏర్పాటుకు ఆసక్తి చూపే మహిళలకు




ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం పటిష్టమైన ఏర్పాట్లు చేసింది. డీఆర్‌డీఏ ద్వారా స్త్రీనిధి, ఉన్నతి, బ్యాంకు లింకేజీ వంటి పథకాల కింద ఒక్కో యూనిట్‌కు రూ.4 లక్షల వరకు రుణం మంజూరు చేస్తారు. దీనికి అదనంగా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పీఎంఈజీపీ) కింద రూ.4 లక్షల రుణం పొందితే, రూ.1.40 లక్షల వరకు రాయితీ (సబ్సిడీ) పొందే అద్భుతమైన అవకాశం కూడా కల్పించారు. దీనివల్ల లబ్ధిదారులపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది.

**ఆదాయం అంచనాలు.. అనంతలో ప్రారంభం**
ఈ టీ స్టాల్స్ ఏర్పాటు చేసే ప్రాంతం, రద్దీని బట్టి ఆదాయం ఆధారపడి ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. సగటున రోజుకు రూ.5,000 వ్యాపారం జరిగితే, అన్ని ఖర్చులు పోగా నెలకు రూ.40,000 వరకు నికర ఆదాయం వస్తుంది. అదే రోజుకు రూ.10,000 వ్యాపారం జరిగితే నెలకు రూ.లక్ష, రోజుకు రూ.20,000 వ్యాపారం జరిగితే నెలకు రూ.2.50 లక్షల వరకు ఆదాయం సంపాదించే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారు.
ప్రస్తుతం అనంతపురం జిల్లాలో ఈ పథకం అమలుకు లైన్ క్లియర్ అయింది. జిల్లావ్యాప్తంగా తొలి విడతలో 30 అనువైన ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ముఖ్యంగా జాతీయ రహదారులు, టోల్‌గేట్లు, పుణ్యక్షేత్రాలు, బస్టాండ్లు వంటి జనసమ్మర్దం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ స్టాల్స్ ఏర్పాటుకు ప్రాధాన్యం ఇస్తున్నారు. రాబోయే రోజుల్లో సర్వే నిర్వహించి, మరిన్ని ప్రాంతాల్లో 'చాయ్ రాస్తా' యూనిట్లను విస్తరించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

# 19 రోజులైనా ఆచూకీ లేని మత్స్యకారులు

## ముమ్మరంగా కొనసాగుతున్న గాలింపు చర్యలు

**విశాఖపట్టణం,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
కోనసీమ జిల్లా అల్లవరం మండలం ఓడలరేవు జెట్టీ నుంచి సముద్రంలోకి చేపల వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారుల బోటు గత 19 రోజులుగా కనిపించకుండాపోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఈ నెల 3న వేటకు బయలుదేరిన ఈ బోటుతో 5వ తేదీ నుంచి పూర్తి స్థాయిలో కమ్యూనికేషన్ తెగిపోయింది. సాధారణంగా వేటకు వెళ్లినవారు తిరిగొస్తారనే నమ్మకంతో కుటుంబసభ్యులు ఈ నెల 13వ తేదీ వరకు వేచి చూశారు. అయినప్పటికీ వారి నుంచి ఎలాంటి సమాచారం రాకపోవడంతో ఆందోళనకు గురై అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ నెల 17వ తేదీ నుంచి బాధితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను యంత్రాంగం వేగవంతం చేసింది. ఈ గాలింపు చర్యల్లో విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న నాలుగు కోస్ట్ గార్డ్ నౌకలతో పాటు రెండు నేవీ హెలికాప్టర్లు బంగాళాఖాతంలో తీవ్రంగా శోధిస్తున్నాయి. విశాఖపట్నం, చెన్నై నుంచి వచ్చిన నేవీ నౌకలు సముద్రంలో అత్యంత లోతైన ప్రాంతాల్లో అన్వేషణ కొనసాగిస్తున్నాయి. కాకినాడ, విశాఖ కోస్ట్ గార్డ్ బృందాలు, మెరైన్ పోలీసులు, మత్స్యశాఖ అధికారులు పరస్పర సమన్వయంతో నేడు ఐదో రోజు కూడా గాలింపు పక్రియను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. మరోవైపు పోలీసులు బాధితుల సెల్‌ఫోన్ నంబర్లను సేకరించి, వారి కాల్ డేటాను విశ్లేషిస్తూ సాంకేతిక ఆధారాల కోసం ప్రయత్నిస్తున్నారు. అయితే, సదరు బోటులో ముందస్తు జాగ్రత్తగా ఊ÷ఎఈ ట్రాన్స్‌పాండర్ పరికరాన్ని ఏర్పాటు చేయకపోవడం వల్లే కమ్యూనికేషన్ పూర్తిగా నిలిచిపోయి, వారి లొకేషన్‌ను గుర్తించడం కష్టతరంగా మారింది. మత్స్యకారుల ఆచూకీ కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్న నేపథ్యంలో వారి కుటుంబసభ్యులు తీవ్ర భయాందోళనలతో ఎదురుచూస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించిన మరిన్ని వివరాలను రాజమండ్రి ప్రతినిధి శ్రీనివాస్ త్వరలోనే అందించనున్నారు.

-----

# హర్మూజ్‌పై ట్రంప్ కొత్త మెలిక

## ఇరాన్‌కు సాయం చేసే దేశాలపై ఆంక్షలు

**వాషింగ్టన్,ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)** పశ్చిమాసియాలో అమెరికా, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు మరోసాయి తారా స్థాయికి చేరేలా ఉన్నాయి. హర్మూజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పట్టువీడకపోవడమే అందుకు కారణం. హర్మూజ్‌ను తమ భూభాగంగా ప్రకటించిన డొనాల్డ్ ట్రంప్ టెహ్రాన్‌పై ఆర్థికపరమైన ఆంక్షలు విధిస్తామని హెచ్చరించారు. అయినా సరే ఇరాన్ మాత్రం వెరవడం లేదు. మరోసారి తమను భయపెట్టాలని చూస్తే విధ్వంసకరంగా బదులిస్తామని పేర్కొంది టెహ్రాన్. ఆరు నెలలకు పైగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభాం చూపిస్తోంది ఇరాన్ ? ఇజ్రాయేల్ ? అమెరికా యుద్ధం. అంతర్జాతీయ జల రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధిపై ఇరాన్ పట్టు వదులుకునేందుకు సిద్ధంగా లేకపోవడం.. అమెరికా మాత్రం ఆ జలసంధిని తమ భూభాగంగా ప్రకటించడం తాజాగా మరింత ఉద్రిక్తతలకు ఆజ్యం పోశాయి.

# రూపాయి బియ్యంతో దళారుల దందా

**ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
ఉచిత రూపాయికే కిలో బియ్యం ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పక్కదారి పడుతోంది. బియ్యం స్మార్ట్ కార్డులు అందచేసినా, చాలావరకు బియ్యం అక్కమంగా మార్కెట్‌కు తరలిస్తున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో టన్నుల కొద్ది బియ్యం పోర్టులు దాటిపోయాయి. తెలంగాణలో కూడా అదే విధంగా బియ్యాన్ని బ్లాక్ మార్కెట్ తరలించి నయాదందా తెరతీసారు. ఎన్టీఆర్ హాయంలో పేదలకు బియ్యం అందించాలని కిలో రెండు రూపాయలకే పథకం తెచ్చారు. అది పలు రూపాంతరాలు చెంది. ఉమ్మడి ఎపిలో కిరణ్ కుమార్ రెడ్డి సిఎంగా ఉండగా కిలో రూపాయికే అందిస్తున్నారు. దీని ధరలు పెంచడానికి ప్రభుత్వాలు జంకుతున్నాయి. ఎక్కడ ఓటు బ్యాంక్ పోతుందో అన్న భయంలో పాలకులు ఉన్నారు. పేదవాడి కడుపు నింపాలనే సంకల్పంతో ప్రభుత్వాలు రూపాయి ఖర్చుకు వెనుకాడకుండా ఉచితంగా బియ్యం ఇస్తుంటే, క్షేత్రస్థాయిలో మాత్రం ఆ లబ్ది అక్రమార్కుల పాలిట 'కాసుల పంట'గా మారుతోంది. రూపాయి లేకపోయినా పేదవాడు ఆకలితో అలమటించకూడదని ప్రభుత్వం ఉచితంగా సన్నబియ్యం అందిస్తుంటే, ఆ పథకం ఆశయం కాస్తా దారి మళ్లుతోంది. ఉచిత బియ్యం అర్హులైన పేదల కడుపు నింపాల్సింది పోయి, బ్లాక్ మార్కెట్ వ్యాపారుల జేబులు నింపుతుండటం తీవ్ర విచారకరం. తినడానికి ఇచ్చే బియ్యం.. గడప దాటక ముందే విక్రయం జరుగుతోంది. వందలకోటల బిసినెస్ దీనివెనక నడుస్తోంది. ఈ రోజుల్లో చాలా చోట్ల రేషన్ కార్డు ఉండి, రేషన్ బియ్యాన్ని ఆహారంగా వాడుకోని వర్గాలు దాన్ని ఒక అదనపు ఆదాయ మార్గంగా మార్చుకుంటున్నాయి. ప్రతి నెల లేదా మూడు నెలల కోటా పంపిణీ మొదలవగానే లబ్ధిదారుల ఇళ్ల ముందే దళారులు ప్రత్యక్షమవుతున్నారు. ప్రభుత్వం అందించిన నాణ్యమైన బియ్యాన్ని ఇంట్లో ఉంచుకోవాల్సిన పేదలు, కేవలం ఐదు-పది రూపాయల ఆశకు లోనై వ్యాపారులకు అమ్మేస్తున్నారు. మరికొన్ని చోట్ల దందా ఇంకొంచెం ముందుకెళ్లింది. అసలు బియ్యం సంచులను ఇళ్లకు కూడా తీసుకెళ్లడం లేదు. షాపు వద్దకు వెళ్లి వేలిముద్ర వేసి, బియ్యాన్ని అక్కడ వదిలేసి, కిలోకు రూ.10 నుండి రూ.15 తీసుకుని వెళ్లిపోతున్నారు. ఈ విధంగా మిగిలిపోయిన బియ్యాన్ని రేషన్ డీలర్లు, దళారులు చీకటి పడగానే గోదాములకు, పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఇంకొన్ని రేషన్ షాపుల్లో డీలర్లు స్థానిక హోటళ్లకు అమ్మేస్తున్నట్లు తెలుస్తోంది. ఇలా.. బహిరంగ మార్కెట్లో వీటిని కేజీకి రూ.20 నుండి రూ.25 వరకు విక్రయిస్తూ అక్రమ సంపాదనకు అలవాటు పడుతున్నారు. పేదవాడి ఆకలి తీర్చాలనే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యం ఇక్కడ తీవ్రంగా నీరుగారిపోతోంది. ఈ దందాను అరికట్టేందుకు పౌరసరఫరాల శాఖ అధికారులు చర్యలు కఠినతరం చేసినా లాభం లేకుండా పోయింది. ప్రభుత్వం



ఉచితంగా ఇచ్చే సన్నబియ్యాన్ని బయట మార్కెట్లో అమ్మినా, కొనుగోలు చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని పౌరసరఫరాల అధికారులు హెచ్చరించడం షరామామూలుగా మారింది. దీంట్లో జరుగుతున్న అవినీతిని అరికట్టేందుకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు పెద్దగా చొరవ చూపడం లేదు. దీంతో వ్యారం యధావిధిగా సాగుతోంది. చ్చరించారు. లబ్ధిదారులు బియ్యం అమ్ముకున్నట్లు ఆధారాలతో సహా నిరూపణ అయితే వారి రేషన్ కార్డును శాశ్వతంగా రద్దు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు రేషన్ సరుకులు తీసుకోని వారిని అనర్హులుగా గుర్తించి జాబితా నుంచి తొలగిస్తారు. ఆకస్మిక తనిఖీల్లో బియ్యం నిల్వల్లో తేడాలు వచ్చినా, రీసైక్లింగ్ దందాలో భాగస్వామ్యమైనా డీలర్ల లైసెన్సులను రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వెచ్చించి ఉచితంగా అందిస్తున్న ఆహార ధాన్యాలను కేవలం ఆకలి తీర్చుకోవడానికే ఉపయోగించాలి. వ్యాపార వస్తువుగా మార్చి చట్టపరమైన సమస్యల్లో చిక్కుకోవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని వేగవంతం చేసింది. ఇందులో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికీ రాబోయే 15 రోజుల్లో కొత్త రేషన్ కార్డుల పంపిణీ పూర్తి చేస్తామని రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖను నేరుగా ప్రజల చెంతకు చేర్చాలనే తపనతోనే ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని తినలేక రీసైక్లింగ్‌కు తరలించే దుస్థితి ఉండేదని, దానిని మారుస్తూ దేశంలోనే తొలిసారిగా తెల్ల రేషన్ కార్డుదారులందరికీ ఉచితంగా నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3.42 కోట్ల మంది పేదలు లబ్ది పొందుతున్నారు. గత పదేళ్లలో రేషన్ కార్డులు అందక ఇబ్బంది పడిన వారికి ఉపశమనం కలిగిస్తూ.. ప్రభుత్వం కొత్తగా 16 లక్షల కుటుంబాలను రేషన్ పరిధిలోకి తీసుకువచ్చింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 1.06 కోట్ల కుటుంబాలకు ఈ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ఆహార భద్రత అందుతోంది. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావడానికి కూడా ఈ కార్డులు ఎంతో కీలకం కానున్నాయి. అయితే ప్రభుత్వాలు కఠిన చర్యలు తసీఉకోనంత వరకు ఈ దందా ఆగదు. అక్రమంగా తరలింపు కూడా ఆతదని పాలకులు గుర్తించాలి.

## రాయికల్ సంఘమిత్ర శివాజీ యూత్ కార్యవర్గాన్ని అభినందించి శాలువాలతో సత్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





**రాయికల్ మండలం ఆగస్టు,23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ శివాజీ రెడ్డి గూనే కాపు అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎంపిక కాబడిన సంఘమిత్ర శివాజీ యూత్ రాయికల్ పట్టణం కార్యవర్గం ఆదివారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.
ఎమ్మెల్యే ఈ కార్యవర్గమును సన్మానించడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత సామాజిక సేవలో ముందుండాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జిల్లాల చిన్న మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి పడిగెల జితేందర్ రెడ్డి, కోశాధికారి ఎద్దండి జితేందర్ రెడ్డి ,కోశాధికారి బోడగం తిరుపతిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొడ్డం శ్రీకాంత్ రెడ్డి, తురగ నవీన్ రెడ్డి , తురగ శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి రాజు రెడ్డి 'కొయ్యడి జయపాల్ రెడ్డి వీరితో పాటు శివాజీ గోనె రెడ్డి సంఘం అధ్యక్షుడు కుంభాల శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జిల్లాల పెద్ద మల్లారెడ్డి, కార్యవర్గ సభ్యులు జిల్లాల గంగారెడ్డి ధమ్మ గంగారెడ్డి, జిల్లాల రాజారెడ్డి, కొయ్యడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఒడ్డె లింగాపూర్ లో ఘనంగా శ్రీరామ హృదయ కలశ యాత్ర-శ్రీరామ పాదయాత్ర...

**జాతీయస్థాయి అవార్డు గ్రహీత చెరుకు మహేశ్వర శర్మను ఘనంగా సన్మానించిన సర్పంచ్ సాయిరాజ్ గౌడ్...**






**రాయికల్ మండలం ఆగస్టు,23( రిపబ్లిక్ న్యూస్)** శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి 70వ తిరునక్షత్ర మహోత్సవాల సందర్భంగా రాయికల్ మండలం ఒడ్డెలింగాపూర్ గ్రామంలో వికాస తరంగిణి, ఆధ్వర్యంలో శ్రీరామ హృదయ కలశ యాత్ర-శ్రీరామ పాదయాత్ర ఘనంగా నిర్వహించారు. గ్రామ నాయకులు బండారి సాయిరాజ్,గడ్డం రాజారెడ్డి, వికాస తరంగిణి బాధ్యులు వేల్పుల స్వామి యాదవ్ పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ, నాగుల రమేష్ తదితరులు శ్రీరామ కలశం, చిన్నజీయర్ స్వామివారి చిత్రపటంతో గ్రామపంచాయతీ నుంచి శ్రీ ఆంజనేయ స్వామి ఆలయం వరకు జై శ్రీరామ్ నినాదాలతో పాదయాత్ర నిర్వహించారు. ఇటీవల కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యుల చేతుల మీదుగా జాతీయ తెలుగు సారస్వత పరిషత్ వారి జాతీయ వాగ్దేవి విశేష ప్రతిభా పురస్కారం అందుకున్న చెరుకు మహేశ్వర శర్మను ,పండిత పరిషత్ జిల్లా అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ ను నాయకులు బండారి సాయిరాజ్ గడ్డం రాజారెడ్డి నాగుల రమేష్, గ్రామస్థులు, వికాస తరంగిణి బాధ్యులు, ఘనంగా సన్మానించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. దేశంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని, లోకకల్యాణం, ధర్మస్థాపన, ధర్మపాలకుల రక్షణ జరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

## రాయికల్ వడ్డెర కాలనీ తెల్ల విశాల్ వైద్యానికి చేయూతగా 12 వేల రూపాయలు అందజేసిన విశ్వశాంతి 2000-2001పూర్వ విద్యార్థులు

**రాయికల్ మండలం ఆగస్టు,23( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని విశ్వశాంతి హైస్కూల్లో 2000-2001 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు తమ ఆప్యాయతను,సామాజిక బాధ్యతను చాటుకున్నారు. ఇటీవల గాయపడిన విశాల్ అనే యువకుడి వైద్య ఖర్చులకు అండగా నిలుస్తూ రూ.12 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.కష్టకాలంలో ఉన్న వారికి తమ వంతు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు.స్నేహబంధంతో పాటు అవసరంలో ఉన్నవారికి సహాయం చేయాలనే స్ఫూర్తితో ఈ ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తొగిటి గోపి, శ్రీ గద్దె రాజేష్, తీగుళ్ల గోపి, బెజ్జంకి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.వైద్య సహాయానికి పూర్వ విద్యార్థుల చేయూత అందించడం అభినందనీయమని ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ ప్రశంసించారు.

## ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం జిల్లా కన్వీనర్‌గా ఎ. రాంబాబు

### జిల్లా జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు కృషి చేస్తా

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్ )**



తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘాన్ని మరింత బలోపేతం చేసి, జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. సికింద్రాబాద్ బోయిగూడలోని ముదిరాజ్ భవన్‌లో ఆదివారం తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.సంఘం వ్యవస్థాపకులు నీలకంఠం ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్, పాండు ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గం పాల్గొంది. ఈ సందర్భంగా సంఘాన్ని జిల్లాల వారీగా విస్తరించే క్రమంలో వివిధ జిల్లాలకు కన్వీనర్లను ఏకగ్రీవంగా నియమించారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా జోగిపేటకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ఎ. రాంబాబు ముదిరాజ్‌ను ఏకగ్రీవంగా నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి రాంబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్ జర్నలిస్టుల హక్కులు, సమస్యల పరిష్కారం కోసం తన శక్తివంచన లేకుండా పనిచేస్తానని అన్నారు. జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులను సమన్వయం చేసుకుంటూ సంఘాన్ని బలోపేతం చేస్తానని తెలిపారు. త్వరలోనే సంగారెడ్డి జిల్లాకు తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేస్తామని రాంబాబు వెల్లడించారు.జిల్లాలోని ముదిరాజ్ జర్నలిస్టులందరినీ సంఘం పరిధిలోకి తీసుకువచ్చి, వారి సమస్యలపై సమిష్టిగా పోరాడేందుకు కార్యాచరణ రూపొందిస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర నాయకత్వం తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తిస్తానని స్పష్టం చేశారు.

## జోగిపేటలో గృహప్రవేశం కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఆగస్టు 23 ( రిపబ్లిక్ న్యూస్ )**




ఆందోల్ జోగిపేట్ మున్సిపల్ పరిధిలోని శ్రీ కట్కే వేణుగోపాల్ గారి గృహప్రవేశానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర్ రాజనర్సిమఅందోల్ జోగిపేట్ పట్టణంలో 16వ వార్డులో,మంజుశ్రీ గౌడ్ గృహ ప్రవేశానికి రానందున ఈరోజు వారి నూతన నిర్మించి నస్వగృహానికి రావడం జరిగింది. వారికి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 16వ వార్డ్ కౌన్సిలర్ పట్లోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రాయికల్ వడ్డెర కాలనీకి చెందిన తెల్లా విశాల్ కు విశ్వశాంతి పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ విద్యార్థులు 20వేల ఆర్థిక సహాయం

**రాయికల్ మండలం ఆగస్టు,23( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఒడ్డెర కాలనీకి చెందిన శామిల్ ,రాధ దంపతులకు ఏకైక కుమారుడు అయిన తెల్ల విశాల్ విశ్వశాంతి స్కూల్ లో చదివి గత సంవత్సరం పదవతరగతి పాస్ అయ్యాడు.
దినసరి కూలి అయిన తన తండ్రితో పాటు విశాల్ కూడా పనికి వెళ్లడం జరిగింది.ప్రమాదవశాత్తు
గత సోమవారం గోడ తన మీద పడి తలకి తీవ్ర గాయం కావడం వలన కరీంనగర్ లోని ఒక ప్రైవేటు హాస్పిటల్ కి తరలించగా దాదాపు 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. వెంటనే స్పందించిన పాఠశాల యాజమాన్యం మచ్చ గంగాధర్ సర్ - లలిత మేడం లు రూ.10,000/- (పదివేల రూపాయలు) వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సహాయం చేశారు.
పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు 2000-01 బ్యాచ్ వారు రూ.12,000/-,ఈ విద్యాసంవత్సరం చదువుతున్న విద్యార్థినీవిద్యార్థులు వైద్య ఖర్చుల కోసం



మానవతా దృక్పథంతో తమవంతు సహాయంగా రూ.10,000/- పాఠశాల యాజమాన్యం సమక్షంలో కుటుంబ సభ్యులకు అందించారు.
నిరుపేద కుటుంబానికి చెందిన విశాల్ తల్లిదండ్రులు కూలీ పని చేస్తేనే తమ కుటుంబం గడుస్తుంది, అలాంటివారికి ఈ వైద్య ఖర్చులు పెనుభారంగా మారాయి, కాలనీలో అందరితో కలిసి మెలిసి అల్లారు



ముద్దుగా ఉండే విశాల్ ని దక్కించుకునేందుకు కాలనీవాసులు స్వయంగా భిక్షాటన చేయడం పరిస్థితికి అద్దం పడుతుంది. దాతలు మానవతా హృదయాలు స్పందించి విశాల్ వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం చేయలని పాఠశాల యాజమాన్యం వారు కోరారు. ఎవరైనా సహాయం చేయాలనుకున్నవారు 8008192221 నెంబర్ కి ఫోన్ పే చేయగలరు.

## ఆత్మగౌరవ పోరాటానికి తెలంగాణ బ్రాహ్మణ సమాజం సిద్ధం

### ఆగస్టు 25న ధర్నా చౌక్‌లో 'మహా దీక్ష'

**హైదరాబాద్ ప్రతినిధి ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్ )**
తెలంగాణ బ్రాహ్మణ సమాజం తమ ఆత్మగౌరవ పరిరక్షణకు, హక్కుల సాధనకు సమరశంఖం పూరించింది. 'తెలంగాణ బ్రాహ్మణ ఐక్యవేదిక', 'తెలంగాణ బ్రాహ్మణ ఉద్యమకారుల వేదిక'ల సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 25 (మంగళవారం) నాడు హైదరాబాద్‌లోని ధర్నా చౌక్ వేదికగా ఉదయం 10:00 గంటల నుండి "తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవ దీక్ష" పేరిట భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ప్రకటించాయి.

**ఉద్యమకారులకు దక్కని తగిన గుర్తింపు**
1,200 మందికి పైగా అమరుల త్యాగాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్ర సాధనలో బ్రాహ్మణ ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని నేతలు గుర్తుచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కాలేజీ కేంద్రంగా, ప్రొఫెసర్ చుక్కా రామయ్య ఆశీస్సులతో సాగిన ఈ పోరాట స్వరం నేటికీ తగిన గుర్తింపు పొందలేకపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వరాష్ట్రం ఏర్పడి పుష్కర కాలం దాటినా తమ ఆకాంక్షలు



నెరవేరకపోగా, వలసవాదుల పెత్తనం ఇంకా కొనసాగుతోందని ఆరోపించారు.

**సంక్షేమ పరిషత్ నియామకాలపై ఆగ్రహం**
'తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్' ప్రధాన బాధ్యతల్లో సీమాంధ్ర మూలాలున్న వ్యక్తులకు ప్రాధాన్యత ఇవ్వడంపై ఐక్యవేదిక తీవ్ర నిరసన వ్యక్తం చేసింది. తెలంగాణ మట్టి బిడ్డలైన ఉద్యమకారులను పక్కనబెట్టి బయటి వ్యక్తులకు పదవులు కట్టబెట్టడాన్ని తీవ్రంగా ఖండించింది.

**అనుచిత వ్యాఖ్యలు బెదిరింపులపై నిరసన**
ఇటీవల జరిగిన ఓ అంతర్గత సమావేశంలో తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ ఛైర్మన్ బసవరాజ్ శ్రీనివాస్ ఉద్యమకారులను ఉద్దేశించి అవమానకర రీతిలో మాట్లాడారని, "నేను పదవి వదిలేస్తే నెల రోజుల్లో ఉద్యమకారుల అంతు చూస్తాను" అని బహిరంగంగా బెదిరింపులకు దిగారని నేతలు మండిపడ్డారు.

**సామాజిక సామరస్య పరిరక్షణే ధ్యేయం**
సదరు నాయకుడు కుల దురహంకారంతో ప్రసంగిస్తూ దళిత, బహుజన వర్గాల మహిళలను తీవ్రంగా అవమానించారని ఆరోపించారు. బమ్మెర పోతన, కాళోజీ, వట్టికోట అల్వార్ స్వామి, దాశరథి, బుర్గుల రామకృష్ణారావు నుండి పి.వి. నరసింహారావు వరకు తెలంగాణ బ్రాహ్మణ సమాజం ఎప్పుడూ బహుజన వర్గాలతో ఐక్యంగా, సామరస్యంతో జీవించిందని గుర్తుచేశారు. ప్రాంతీయ అహంకారంతో కుల విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని నిరసిస్తూ ఈ ఆత్మగౌరవ దీక్ష చేపడుతున్నట్లు ప్రతినిధులు స్పష్టం చేశారు.
సమాచార సేకరణ: డాక్టర్ జితేందర్ రావు తనుగుల (సీనియర్ జర్నలిస్ట్)

## రాష్ట్రవ్యాప్తంగా అటో కార్మికుల పిలుపు మేరకు

# ఈనెల 24న రాష్ట్రవ్యాప్త బందుకు పిలుపు

### - రాయికల్ మండల ఆటో యూనియన్ అధ్యక్షుడు సామల్ల ప్రసాద్

**రాయికల్ మండలం ఆగస్టు,23( రిపబ్లిక్ న్యూస్)**
నిరుద్యోగాన్ని తొలగిస్తానన్న పార్టీలు ప్రభుత్వాలు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మేలు చేస్తున్నారా అన్నది ప్రశ్నర్థకంగా మారింది తప్ప నిరుద్యోగాన్ని మాత్రం పెంచుతున్నారు పీహెచ్డీ,ఎంఎస్సీ, బీటెక్,ఎంటెక్ విద్యార్థులు చదివి ఉద్యోగశీ రాక ప్రభుత్వం చేస్తున్న మోసాలను భరించలేక ఆటో డ్రైవర్లు గా బతుకుతున్నారు అదికాక ఆర్థిక స్తోమత లేక చదువు కోక కనీసం అటో నడిపించుకుని బతుకుతామని డ్రైవర్ల శిక్షణ పొంది ఆటోలు ఈఎంఐ ద్వారా కొనుక్కుని నడుపుకుంటూ జీవనశీ సాగిస్తున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానం మేరకు 2023 డిసెంబర్, 9 సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా వాగ్దానం చేసినట్టు సంవత్సరానికి 12000 ఇస్తామని వాగ్దానం చేశారు ఇప్పటివరకు 34 నెలలు గడిచిన మాకు 34 వేల రూపాయలు మాకు రావాలని ఈ నెల 24న రాష్ట్రవ్యాప్తంగా అటో, క్యాబ్,వ్యాన్, స్కూల్ వ్యాన్ డ్రైవర్ల నిరవధిక బంద్ చేయాలని రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు రాయికల్ మండల ఆటో సంక్షేమ సంఘశీ అధ్యక్షులు సామల్ల ప్రసాద్ బందుకు పిలుపునిచ్చారు
30 సంవత్సరాల నుండి ఆటో సంక్షేమ మండలి



ఏర్పాటు చేయాలని ప్రభుత్వమే ఆటో యూనియన్లకు ఒక యాప్ తయారు చేసి ఆ యాప్ ద్వారానే బుకింగ్ చేస్తే బాగుంటుందని అలాగే సంక్షేమ మండలి
ప్రభుత్వ ఏర్పాటు చేయాలని వాగ్దానాలు చేయండి కానీ మా ఆటో కార్మికుల పొట్ట కొట్టకండి
ఉచిత బస్సు ప్రయాణం మంచిదే
కానీ మా ఆటో డ్రైవర్ల బతుకులు కూడా కాపాడాలి!
మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి వచ్చిన తర్వాతబస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య భారీగా పెరిగింది.అదే సమయంలోలోకల్ ఆటోలకు ప్రయాణికులు తగ్గిపోతేమా ఆటో డ్రైవర్ల కుటుంబాల పరిస్థితి ఏంటి?
1030 కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి లోకల్ ప్రాంతాల్లో ప్రయాణికులను తీసుకెళ్లే ఆటోలు పెరిగితేడసంవత్సరాలుగా అదే ప్రాంతంలో ఆటో నడుపుకుంటూ జీవిస్తున్న లోకల్ ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏంటి?
ఆటో ఈఎంఐ లుడరోజువారీ కుటుంబ ఖర్చులుడపిల్లల చదువులుడఇంధన ఖర్చులు వాహన మెయింటెనెన్స్
ఇవన్నీ ఎలా భరించాలిమా డిమాండ్ ఒక్కటే
ఉచిత బస్సు పథకాన్ని వ్యతిరేకించడం కాదు
ఆటో డ్రైవర్ల జీవనోపాధిని కూడా ప్రభుత్వం కాపాడాలి!
లోకల్ ఆటోలకు రక్షణ కల్పించాలి.ఆటో డ్రైవర్లకు ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేయాలి.
మా కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి.
ఆటో డ్రైవర్ కూడా ఒక కుటుంబానికి ఆధారం!
మా కష్టం కనిపించాలిమా బాధ వినిపించాలి
మా జీవనోపాధికి న్యాయం జరగాలి ఆటో డ్రైవర్ల ఐక్యతే మా బలం మా హక్కుల కోసం మా గొంతు ఒక్కటే!
ఈనెల 24న బందుకు సహకరించాలని రాయికల్ మండల ఆటో యూనియన్ సంక్షేమ సంఘం అధ్యక్షులు సామాల్ల ప్రసాద్ తెలిపారు

## ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

**జగిత్యాల పట్టణంలోని ఈరోజు స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ**

**రాయికల్ మండలం ఆగస్టు 23( రిపబ్లిక్ న్యూస్)**
(భానువాసరే శ్రావణ మాసం శుక్ల పక్షం ఏకాదశి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం
సూర్య భగవానుని విశిష్టత :
ఆదివారం సూర్య భగవానుని ప్రత్యేక దినం
ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది.తదియపర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ




నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు యిట్టి కార్యక్రమములోఫౌండర్ &ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న,వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్,సహాయ కోశాధికారి గోపి,భారతాల రాజసాగర్, వేముల రాజేష్,గాజుల మహేష్ -మాధవి, ప్రవీణ్ కుమార్, హరికృష్ణ, వేముల రాజేష్, రవి -సునీత, యాంసాని శంకరయ్య, ఆడెపు శ్రీనివాస్ -అనురాధ, ప్రవీణ్ కుమార్, మారుతి, అలిమేలా సత్యనారాయణ, సిరిపురపు గంగాధర్ అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాణం నరకం అవస్థలు శోచనీయం

**ప్రయాణికులకు నరకయాతన**

**ఆర్టీసీ ప్రాంగణం...సుందరీకరణ శూన్యం..**

**తాగునీటి కష్టాలు.. దుర్వాసనతో అవస్థలు**

**బస్సుల కొరతతో కిటకిటలాడుతున్న ప్రాంగణం**

**ఆటో స్టాండా.. ఆర్టీసీ బస్టాండా ..**



**రిపబ్లిక్ ప్రత్యేక కథనం ఉమ్మడి అనంతపురం**

బస్సుల ప్రయాణం అంటేనే నరకయాతనగా మారింది. అందులోనూ సుదూర ప్రాంతాల నుంచి ప్రయాణికుల అవస్థలు అంతా ఇంతా కాదనే చెప్పవచ్చు. దీంతో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం మొత్తం సుందరీ కరణకు నోచుకోకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. వివిధ ప్రాంతాలకు వెళ్లాల్సిన ప్రయాణికులకు గుత్తి సెంటర్ కాగా బత్తుల కొరతతో ప్రయాణికులు కిటకిటలాడుతున్నారు. వాటికి తోడు బస్టాండ్ ప్రాంగణంలో అధిక సంఖ్యలో ఆటోలు ఉండడం వల్ల ప్రాంగణం మొత్తం ఆటో స్టాండ్ ను తలపిస్తోంది.

## సర్వీసులు, మౌలిక వసతులు లేకపోవడం తీవ్ర అవస్థలు

గుత్తి ఆర్టీసీ బస్టాండ్ సమస్యల వలయంలో చిక్కుకుంది. ఏళ్ల తరబడి ఆధునికీకరణకు, సుందరీకరణకు నోచుకోకపోవడంతో ప్రయాణికులకు కనీస వసతులు కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అనంతపురం, కర్నూలు, గుంతకల్లు, తాడిపత్రి, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు గుత్తి కీలక రవాణా కేంద్రంగా ఉన్నప్పటికీ, అందుకు అనుగుణంగా బస్సు సర్వీసులు, మౌలిక వసతులు లేకపోవడం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా ఆదివారం గుత్తి బస్టాండ్ ప్రధాన సెంటర్ అయితే వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో బస్టాండ్ ప్రయాణికులతో కిక్కిరిసిపోయింది. ఉదయం నుంచే వందలాది మంది ప్రయాణికులు బస్సుల కోసం ప్రాంగణంలో వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒకవైపు ప్రయాణికుల రద్దీ, మరోవైపు సరిపడా బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చింది. బస్సు వచ్చే సమయానికి ప్రయాణికులు గుంపులుగా చేరుకోవడంతో వృద్ధులు, చిన్నారులు, మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. క్యూ పద్ధతిలో ప్రయాణికులను బస్సుల్లోకి ఎక్కించే వ్యవస్థ లేకపోవడంతో తోపులాట చోటుచేసుకునే పరిస్థితి నెలకొంటోంది. రద్దీ సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదవశాత్తు కిందపడే అవకాశం ఉన్నప్పటికీ, ప్రయాణికుల భద్రతపై ప్రత్యేక పర్యవేక్షణ కనిపించకపోవడం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు బస్టాండ్ ప్రాంగణంలోనే పెద్ద సంఖ్యలో ఆటోలు నిలిపివేస్తుండటంతో అసలు ఇది ఆర్టీసీ బస్టాండా.. ఆటో స్టాండా.. అనే పరిస్థితి నెలకొంది. ప్రయాణికులు వేచి ఉండాల్సిన ప్రదేశాల్లో, బస్సులు రాకపోకలు సాగించాల్సిన మార్గాల్లో ఆటోలు నిలిచిపోవడంతో ఆర్టీసీ బస్సుల రాకపోకలకు కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బస్సులు వెనుకకు వెళ్లే సమయంలో ఆటోలు అడ్డుగా ఉండటంతో డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నట్లు ప్రయాణికులు చెబుతున్నారు.

## రద్దీ ఆసరాగా.. దొంగతనాలకు పాల్పడే అవకాశం

ప్రయాణికుల భద్రత, రవాణా సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ఆటోలకు బస్టాండ్ వెలుపల ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే గుత్తి ఆర్టీసీ ప్రాంగణంలో పారిశుద్ధ్య పరిస్థితులు మరింత దయనీయంగా మారాయి. ప్రాంగణం మొత్తం దుర్వాసన వెదజల్లుతుండటంతో బస్టాండ్‌లోకి అడుగుపెట్టాలంటేనే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మరుగుదొడ్లు ఉన్నప్పటికీ వాటి నిర్వహణ సరిగా లేకపోవడం, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా తగిన సంఖ్యలో సౌచాలయాలు లేకపోవడం, ఉన్న వాటి చుట్టూ అపరిశుభ్రత నెలకొనడం వల్ల ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మరుగుదొడ్లకు సరైన రక్షణ, నిర్వహణ లేకపోవడం కూడా సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది. బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం కూడా ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా లేదనే ఆరోపణలు ఉన్నాయి. గంటల తరబడి బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులకు కనీసం సౌకర్యాలు అందుబాటులో లేకపోవడంతో తీవ్ర అసౌకర్యంగా మారింది. ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు ఇబ్బందులు పడుతున్నారని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రయాణికుల సౌకర్యాల్లో భాగంగా పాలిచ్చు తల్లుల కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయాల్సి ఉన్నప్పటికీ గుత్తి బస్టాండ్‌లో అలాంటి సౌకర్యం కనిపించకపోవడం గమనార్హం. ప్రజా రవాణా ప్రాంగణంలో కనీస మహిళా సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని ప్రయాణికులు చెబుతున్నారు. మరోవైపు అధిక రద్దీని ఆసరాగా చేసుకుని దొంగతనాలకు పాల్పడే అవకాశం కూడా ఉందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్‌లో వందలాది మంది ఒకేసారి గుమిగూడే సమయంలో ప్రయాణికుల లగేజీ, విలువైన వస్తువుల భద్రతపై ప్రత్యేక నిఘా అవసరం ఉన్నప్పటికీ, రద్దీకి అనుగుణంగా పోలీసుల పర్యవేక్షణ కనిపించకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. ఏదైనా ఘటన జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే భద్రతా చర్యలు చేపడితే చోరీలను అరికట్టే అవకాశం ఉంటుందని ప్రయాణికులు అభిప్రాయపడుతున్నారు.

## ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు లేకపోవడం

ముఖ్యంగా ఆదివారాలు, పండుగలు, చర్చిలు, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాల సమయంలో గుత్తికి వచ్చే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండటంతో ఆ రోజుల్లో ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. గుత్తి పట్టణం మీదుగా అనంతపురం నుంచి కర్నూలు, గుంతకల్లు, తాడిపత్రి, ఎమ్మిగనూరు తదితర ప్రాంతాలకు ప్రయాణించే వారి సంఖ్య అధికంగా ఉండటంతో బస్టాండ్‌లో రద్దీ నిత్యకృత్యంగా మారింది. అయితే ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సులు అందుబాటులో లేకపోవడంతో గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని ప్రయాణికులు వాపోతున్నారు. రద్దీ సమయాల్లో అదనపు బస్సులు ఏర్పాటు చేయడం, ప్రయాణికుల అవసరాలను బట్టి సర్వీసుల సంఖ్య పెంచడం, ఆదివారం ప్రత్యేక రద్దీని ముందుగానే అంచనా వేసి అదనపు సర్వీసులు నడపడం ద్వారా సమస్యను కొంతవరకు పరిష్కరించవచ్చని వారు సూచిస్తున్నారు. సుందరీకరణ పేరుతో అనేక ప్రాంతాల్లో ఆర్టీసీ ప్రాంగణాలను అభివృద్ధి చేస్తున్నప్పటికీ గుత్తి బస్టాండ్ మాత్రం పట్టించుకునే నాథుడు లేనట్లుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ పరిసరాల్లో పరిశుభ్రత, పచ్చదనం, ప్రయాణికులు కూర్చునే సౌకర్యాలు, తాగునీరు, మరుగుదొడ్లు, మహిళలుపిల్లలకు ప్రత్యేక వసతులు, పార్కింగ్ క్రమబద్ధీకరణ వంటి కనీస అంశాలపై అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.




### బస్టాండును డెమోలిష్ చేసి.. నూతన బస్టాండ్ నిర్మిస్తాం

**ఏపీఎస్ఆర్టీసీ రీజినల్ మేనేజర్ శ్రీలక్ష్మి**

**అనంతపురం రీజినల్ మేనేజర్ శ్రీ లక్ష్మీ చరవాణిలో స్పందిస్తూ గుత్తి ఆర్టీసీ బస్టాండ్ ను డెమోలిష్ చేయడానికి గత మూడు నెలల క్రితమే ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. అయితే తాత్కాలిక బస్ స్టాప్ ను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. సెప్టెంబర్ తర్వాత గుత్తి ఆర్టీసీ బస్టాండును డెమోలిష్ చేసి నూతన ఆర్టీసీ ప్రాంగణాన్ని నిర్మాణం చేపడతామని ఆమె పేర్కొన్నారు. అనంతపురంలో పాలిచ్చు తల్లులకు ప్రత్యేక గదిని ఏర్పాటు చేశామన్నారు. అయితే గుత్తిలో ప్రస్తుతం టెంపరరీగా బస్ స్టేషన్ నిర్మాణం చేపట్టిన తర్వాత నూతన బస్టాండ్ ఏర్పాటు చేసిన తర్వాత అందులో పాలిచ్చు తల్లులకు ప్రత్యేక గదిని నిర్మాణం చేపడతామని అనంతపురం రీజినల్ మేజర్ శ్రీలక్ష్మి తెలియజేశారు.**

### సీసీ కెమెరాలు, పోలీసుల పర్యవేక్షణ లోపం

ముఖ్యంగా అనంతపురం ఆర్టీసీ రీజినల్ మేనేజర్ ప్రయాణికుల రద్దీని ప్రత్యక్షంగా పరిశీలించి గుత్తి బస్టాండ్ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు నడపడం మాత్రమే కాకుండా బస్టాండ్ ప్రాంగణంలో నెలకొన్న పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడం, తాగునీటి సౌకర్యాన్ని మెరుగుపరచడం, మరుగుదొడ్లను శుభ్రంగా నిర్వహించడం, ఆటోలను క్రమబద్ధీకరించడం, ప్రయాణికుల భద్రత కోసం సీసీ కెమెరాలు, పోలీసుల పర్యవేక్షణ పెంచడం వంటి చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు లేకపోవడం, బస్టాండ్ ప్రాంగణం మొత్తం ఆటో స్టాండ్‌ను తలపించడం, దుర్వాసనతో ప్రయాణికులు ఇబ్బంది పడటం, తాగునీటి సమస్య, మరుగుదొడ్ల దయనీయ పరిస్థితి, భద్రతా లోపాలు ఇలా అనేక సమస్యలు ప్రయాణికులను వెంటాడుతున్నాయి. గుత్తి వంటి కీలక ప్రాంతంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల సామాన్య ప్రయాణికులే ఎక్కువగా నష్టపోతున్నారు.

### రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలి

రవాణా వ్యవస్థను బలోపేతం చేపడుతున్న నేపథ్యంలో గుత్తి ఆర్టీసీ బస్టాండ్ సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు గుత్తి బస్టాండ్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, రద్దీకి అనుగుణంగా అదనపు బస్సులు నడపాలని, ఆటోల పార్కింగ్‌ను బస్టాండ్ వెలుపలకు తరలించాలని, తాగునీరు మరుగుదొడ్లు పారిశుద్ధ్య వసతులను మెరుగుపరచాలని, మహిళలుపిల్లల కోసం అవసరమైన సౌకర్యాలను కల్పించాలని, ప్రయాణికుల భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని గుత్తి ప్రజలు, ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే ప్రతి ఆదివారం, ప్రతి రద్దీ రోజున ప్రయాణికులు ఇదే అవస్థలను ఎదుర్కోవాల్సిన పరిస్థితి కొనసాగుతుందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.







printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com